




www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 03 నవంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 217 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## ఎక్స్ ఉద్యోగులకు ఎలాన్ మస్క్ షాక్

న్యూఢిల్లీ, నవంబర్ 2 ( ప్రపంచ వ్యాప్తంగా లేఆఫ్స్ పర్వం కొనసాగుతోంది. కరోనా మహమ్మారి వ్యాప్తి తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం సంకేతాల నేపథ్యంలో దాదాపు అన్ని సంస్థలు తమ ఉద్యోగుల్ని ఎడాపెడా పీకేసిన విషయం తెలిసిందే. చిన్నా, పెద్ద కంపెనీలన్న తేడా లేకుండా అన్ని సంస్థలూ ఉగ్యోగులకు లేఆఫ్స్ ప్రకటించాయి. ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కారణంగా ఖర్చులు తగ్గించుకోవడం లో భాగంగా ఉద్యోగులకు ఉద్వాసన పలుకుతున్నాయి.

# బిజెపి రాష్ట్రాల్లో చీకట్లు.. మా రాష్ట్రంలో వెలుగులు




- 11 నెలల్లోనే సంక్షేమం, అభివృద్ధి పరుగులు
- 48 గంటల్లోనే రెండు వాగ్దానాలను నెరవేర్చాం
- 11 నెలల్లోనే దాదాపు 50వేల మంది యువతకు ఉద్యోగాలు
- బిఆర్ఎస్ దుష్పరిపాలనకు చరమగీతం పాడాం
- పేదలకు ఆరోగ్యశ్రీని పది లక్షలకు పెంచాం
- ప్రధాని మోడీ విమర్శలకు ఎక్స్ వేదికగా రేవంత్ ఘాటు సమాధానం

**హైదరాబాద్, నవంబర్2** అక్షరంన్యూస్)
కాంగ్రెస్ హయాంలో చీకట్లను తరిమేసి వెలుగులు నింపామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రుణమాఫీ, తక్కువ ధరకే గ్యాస్ సిలిండర్ ఇలా తదితర అంశాలను వివరిస్తూ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ మేరకు ప్రధాని మోడీ విమర్శలకు ఘాటు సమాధానం ఇచ్చారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో ఆనందం వెల్లువిరుస్తోందన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే రెండు వాగ్దానాలను నెరవేర్చామని.. 11 నెలల్లోనే దాదాపు 50వేల మంది యువతకు ఉద్యోగాలు కల్పించామని సీఎం రేవంత్ ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ప్రియమైన నరేంద్ర మోదీ జీ. నా రాష్ట్రం, నా ప్రభుత్వం గురించి మీరు చేసిన ప్రకటనలలో అనేక అపోహలు, అవాస్తవాలపై స్పష్టత ఇవ్వడానికి నేను సంతోషిస్తున్నాను. డిసెంబర్ 7 న తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి రాష్ట్రంలో ఆనందం ఆశలు వెల్లువెత్తాయి. దశాబ్దం బీఆర్ఎస్ దుష్పరిపాలన పోయి ప్రజల్లో సంతోషం వెల్లివిరిసిందన్నారు. బాధ్యతలు స్వీకరించిన రెండు రోజుల్లోనే, తెలంగాణ ప్రభుత్వం మొదటి, రెండవ వాగ్దానాన్ని నెరవేర్చింది. అన్ని టీజీఎస్ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల ఆరోగ్య సంరక్షణ, ఆసుపత్రి కవరేజీని విడుదల చేసింది. గత 11 నెలల్లో తెలంగాణాలోని సోదరీమణులు, తల్లులు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా ప్రయాణించారు. రాష్ట్రవ్యాప్తంగా 101 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారు. ఒక సంవత్సరంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం 3,433.36 కోట్లు ఖర్చు చేశాం. మా మొదటి సంవత్సరం పూర్తి కాకముందే, మేము రైతులకి భరోసా ఇస్తూ రైతు రుణమాఫీని అమలు చేశాం. 22 లక్షల 22 వేల మంది రైతులు ఇప్పుడు ఎలాంటి రుణం లేకుండా, రాజులా జీవిస్తున్నారు. రూ. 2,00,000 వరకు రైతుల రుణాలన్నీ మాఫీ చేయబడ్డాయి. 25 రోజుల్లో 18 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేశాం' అని సీఎం చెప్పుకొచ్చారు. ఇళ్లకు 200 యూనిట్ల వరకు గృహ విద్యుత్ ఛార్జీ లేకుండా ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. దీంతో మహిళలు మమ్మల్ని ఆశీర్వదిస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో గ్యాస్ సిలిండర్ ధరలు ఎక్కువగా ఉంటే, కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో కేవలం రూ.500 కే సిలిండర్ లభిస్తుండడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మా హయాంలో ఇప్పటివరకు 1.31 కోట్లకు పైగా గ్యాస్ సిలిండర్ రీఫిల్‌లు జరిగాయి. 42,90,246 మంది లబ్దిపొంది ఆనందం వ్యక్తం చేస్తున్నారు. యువత కోసం ఉద్యోగ నియామకాలను చేపట్టాం. కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహించింది. అన్ని స్థాయిల పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహిస్తోంది. గ్రూప్ 1, 2, 3, 4 పరీక్షలను 11 నెలల కంటే తక్కువ సమయంలో నిర్వహించి, కాంగ్రెస్ ప్రభుత్వం 50,000 మంది అర్హులైన యువతకు ఉద్యోగాలు కల్పించింది. ఇది ఏ బీజేపీ రాష్ట్ర ప్రభుత్వం చేయని రికార్డు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ద కాలంగా పాఠశాల విద్యార్థులను విస్మరించింది. దశాబ్దం తర్వాత సంక్షేమ హాస్టళ్లలో పేద పిల్లలకు మెస్, కాస్మోటిక్ చార్జీలను 40 శాతానికి పైగా పెంచాం. గతంలో నిర్లక్ష్యానికి గురైన మూసీ నదిని శుభ్రం చేసి పునర్వైభవం తీసుకొస్తున్నాం. గత 10 ఏళ్లలో ఆక్రమణలకు గురై, ధ్వంసం చేసిన మా

మిగతా 2వ పేజిలో..

# తిరుమలకు పోటెత్తిన భక్తులు

దర్శనానికి 24 గంటల సమయం



**తిరుమల, నవంబర్2**అక్షరంన్యూస్)
తిరుమలకు మరోమారు భక్తులు పోటెత్తారు. దీపావళి పండుగ, వారాంతపు సెలవులు కలిసి రావడంతో శ్రీవారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తిరుమలకు చేరుకున్నారు. శుక్రవారం సాయంత్రం నుంచి తిరుమలకు భక్తులు తాకిడి పెరగడంతో ఎలాంటి టోకెన్లు లేని సామాన్య భక్తులకు.. శ్రీవారిని

మిగతా 2వ పేజిలో..

# సాగర్‌లో పర్యాటక శోభ

## శ్రీశైలం వరకు లాంచీ ప్రారంభం



**నాగార్జునసాగర్, నవంబర్2** (అక్షరంన్యూస్) : తెలంగాణ ప్రకృతి పర్యాటకులు ఎంతోకాలం గా ఎదురుచూస్తున్న నాగార్జునసా గర్ నుండి శ్రీశైలం వరకు అద్భుత బోటు ప్రయాణాన్ని కార్తీక మాసం తొలిరోజు శనివారం పర్యాటకశాఖ ప్రారంభించింది. గత ఐదేళ్లుగా ప్లాన్ చేస్తున్నప్పటికీ నాగార్జున సాగర్ డ్యాం లో సరైన మట్టంలో నీటి లభ్యత లేకపోవడం, కరోనా

మిగతా 2వ పేజిలో..

# కేరళ ఎక్స్‌ప్రెస్ ఢీ ..

## రైల్వే ట్రాక్‌పై పనిచేస్తున్న నలుగురు దుర్మరణం

**తిరువనంతపురం, నవంబర్2** : (అక్షరంన్యూస్)
కేరళ ఎక్స్‌ప్రెస్ ఢీకొని నలుగురు పారిశుధ్య కార్మికులు మృతి చెందారు. శనివారం(నవంబర్ 2) మధ్యాహ్నం 3:30 సమయంలో షోరనూర్ రైల్వే స్టేషన్ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మృతులు షోరనూర్ వంతెన సమీపంలోని రైల్వే ట్రాక్‌పై చెత్తను తొలగిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. సిబ్బంది ట్రాక్‌కి ఇరువైపులా చెత్తను తొలగిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు

మిగతా 2వ పేజిలో..

# అద్భుతమైన స్కీములకు స్కాములుగా ముద్ర

- తెల్లారితే బూట్ల చప్పళ్లతో తెల్లారుతున్న తెలంగాణ
- ఎక్స్ వేదికగా ప్రభుత్వంపై కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్, నవంబర్2** (అక్షరంన్యూస్)
కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన అద్భుతమైన స్కీములను స్కాములని దుష్ప్రచారంరం చేసిన దుర్మార్గులు ఇకనైనా తీరు మార్చుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హితవు పలికారు. గత పదేండ్లలో తెలంగాణలో వేల కోట్ల అభివృద్ధి జరిగిందని కేంద్రం ప్రకటించిన లెక్కలను చూసైనా బుద్ధి తెచ్చుకోవాలంటూ చురకలంటించారు. కళ్లముందు ఆవిష్కృతమైన ఈ అద్భుతాలను చూసి ఇప్పటికైనా మారాలని సూచించారు. పంటల దిగుబడిలోనే కాదు, పశు సంపద లోనూ గత పదేండ్లు పండగేనని చెప్పారు. కులవృత్తులకూ కేసీఆర్ కొండంత అండగా నిలవడం వల్లే పశుసంపదలోనూ గణనీయ వృద్ధి సాధించని తెలిపారు. గ్రామీణ తెలంగాణలో ఉపాధి పెంచాలనే తపన, సంపద సృష్టిలో అందరినీ భాగస్వామ్యం చేయాలనే తాపత్రయం తమదని వెల్లడించారు. తెలంగాణలో ఉన్న డిమాండ్ తగ్గట్టుగా ఇక్కడే మాంసం, పౌల్ట్రీ ఉత్పత్తులు పెంచే ప్రయత్నం చేశామన్నారు. ఇతర రాష్ట్రాలనుంచి ప్రతినిత్యం వచ్చే వందలాది లారీల దిగుబడికి గత పదేండ్లలో కళ్లెంవేశాని చెప్పారు. ప్రతి ఆలోచన వెనక ఒక సుదీర్ఘ అధ్యయనం ఉందని, కేసిఆర్ లక్ష్యం ఆరోగ్య తెలంగాణ నిర్మాణమని

మిగతా 2వ పేజిలో..

# రైల్వే స్టేషన్ పైకప్పు కూలి 14 మంది మృతి

## ఉత్తర సెర్బియాలో ఘోర ప్రమాదం

**న్యూఢిల్లీ, నవంబర్2**అక్షరంన్యూస్)
ఉత్తర సెర్బియాలో ఘోర ప్రమాదం జరిగింది. రైల్వే స్టేషన్ పైకప్పు కుప్పకూలిపోవడంతో 14 మంది మృతి చెందారు. శుక్రవారం నోవి సాడ్ రైల్వే స్టేషన్ కాంక్రీట్ పైకప్పు ఒక్కసారిగా కూలిపోయింది. ఈ ఘటనలో ఒక చిన్నారి, ఓ విదేశీయుడు సహా కనీసం 14 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. పలువురు గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది హుటాహుటినా సంఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ

మిగతా 2వ పేజిలో..

# ప్రచారం కోసమే తెలంగాణ సిఎం మార్పు

- సంక్రాంతి ముందు సర్పంచ్ ఎన్నికల నిర్వహణ..
- ఇందిరమ్మ ఇళ్ల కోసం అడుగులు వేస్తున్నాం..
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టీకరణ

2

# కార్తీకంలో శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

- పౌర్ణమి సందర్భంగా అరుణాచలానికి స్పెషల్ సర్వీస్
- ఆర్టీసీ ఎండి సజ్జన్నార్ వెల్లడి

**హైదరాబాద్, నవంబర్2**(అక్షరంన్యూస్)
కార్తిక మాసంలో ప్రసిద్ధ శైవక్షేత్రాలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. శ్రీశైలం, వేములవాడ, ధర్మపురి, కీసరగుట్ట తదితర దేవాలయాలకు హైదరాబాద్ నుంచి స్పెషల్ బస్సులను నడుపుతున్నామని పేర్కొన్నారు. ఆది, సోమవారాలు శైవక్షేత్రాలకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, అందుకు అనుగుణంగా ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచాలని

మిగతా 2వ పేజిలో..

## బిజెపి రాష్ట్రాల్లో చీకట్లు.. మా రాష్ట్రంలో వెలుగులు

**మొదటి పేజీ తరువాయి..** సరస్సులు, నాలాలు విలువైన నీటి వనరులను కూడా మేము పరిరక్షిస్తున్నాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒక్క అంగుళం సరస్సు కూడా ఆక్రమణకు గురికాలేదు. అలాగే మేము ఫ్యూచర్ సిటీని రూపొందిస్తున్నాం. మేము యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ, జవ స్పోర్ట్స్ యూనివర్శిటీ, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల కోసం బాల్ రోలింగ్‌ను సెట్ చేశాం. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానంపై పవిత్రమైన నిబద్ధతతో ఉన్నామని రేవంత్‌రెడ్డి తెలిపారు.గత 11 నెలల్లో మేము తెలంగాణలో చీకట్లను పారద్రోలి వెలుగులను నింపాం' అని రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పోస్టు చేశారు.ప్రధాని మోదీ విమర్శలకు 'ఎక్స్' వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి సమాధానమిచ్చారు.

## తిరుమలకు పోటెత్తిన భక్తులు

**మొదటి పేజీ తరువాయి..** దర్శించుకునేందుకు సుమారు 24 గంటల సమయం పడుతోందని సమాచారం. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లతో పాటు నారాయణగిరి ఉద్యానవనంలోని షెడ్లు అన్నీ పూర్తిగా నిండి.. వెలుపలకు వచ్చిన క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు. భక్తుల రద్దీకి అనుగుణంగా తితిదే అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేశారు. వెలుపల క్యూ లైన్‌లో ఉన్న భక్తులతో పాటు కంపార్ట్‌మెంట్లు, షెడ్లల్లో ఉన్న భక్తులకు నిర్విరామంగా అన్నపానీయాలను శ్రీవారి సేవకులు సరఫరా చేస్తున్నారు.

## అద్భుతమైన స్కీములకు స్కాములుగా ముద్ర

**మొదటి పేజీ తరువాయి..** స్పష్టం చేశారు. నేడు గొర్లు, చేప పిల్లల పంపిణీని నిలిపేసి కుల వృత్తులను రూపుమాపే కుట్రలు చేస్తున్న పాలకులారా కేంద్ర లెక్కలు చూసైనా బుద్ధి తెచ్చుకోవాలంటూ ఎక్స్ వేదికగా సూచించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో మళ్లీ ఎమర్జెన్సీ రోజులొచ్చాయని కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామిక తెలంగాణలో మరోసారి ఎనుకటికాలంలా బూటుకాళ్ల శబ్దాలతో తెల్లవారే రోజులొచ్చాయని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రశ్నిస్తే కేసులు పెడతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హక్కులను అడిగితే బెదిరింపులకు పాల్పడుతారని, పోరాడితే సస్పెన్షన్లు చేస్తారని మండిపడ్డారు. ఇది నియంతృత్వ రాజ్యమని, ప్రభుత్వం నిర్బంధాన్ని నిర్మిస్తున్నదని చెప్పారు. పోరాటం తెలంగాణకు కొత్తకాదని, ఈ మట్టి పొత్తిళ్లలోనే పోరాటం ఉన్నదని తెలిపారు. ఆ సహజత్వాన్ని ఎత్తిపడుతూ నిర్బంధాన్ని ఎదురిస్తామని, ప్రజాస్వామిక తెలంగాణ పునరుద్ధరణకై పోరాడుతామని చెప్పారు. హైదరాబాద్‌లో 144 సెక్షన్ అమలులో ఉండగా, 13 జిల్లాల్లో అధికారికంగా, 20కిపైగా జిల్లాల్లో అనధికారికంగా కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ యాక్ట్‌ను అమలు చేస్తున్నది. ఈ నేపథ్యంలో కేటీఆర్ ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కేరళ ఎక్స్‌ప్రెస్ ఢీ కొని నలుగురు మృతి

**మొదటి పేజీ తరువాయి..** రైల్వే అధికారులు తెలిపారు. శుభ్రపరుస్తున్న ట్రాక్‌పైనే రైలు వెళ్తుందని వారు ఊహించలేదని, ట్రైన్ వేగంగా దూసుకురావడంతో తప్పించుకోలేకపోయారని వెల్లడించారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఇద్దరు పురుషులు ఉన్నారు. వీరిని తమిళనాడులోని సేలంకు చెందినవారిగా గుర్తించారు. ఈ ఘటనలో ముగ్గురి మృతదేహాలు లభ్యం కాగా, నాలుగో వ్యక్తి మృతదేహం నదిలో పడిపోయింది. దాన్ని వెలికితీసేందుకు సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు.

## రైల్వే స్టేషన్ పైకప్పు కూలి 14 మంది మృతి

**మొదటి పేజీ తరువాయి..** ఘటనలో చాలా మంది శిథిలాల కింద చిక్కుకున్నారని.. వారిని రక్షించేందుకు రెస్క్యూ టీమ్ శ్రమిస్తున్నారని అధికారులు చెప్పారు. బయటకు తీసుకొచ్చిన పలువు క్షతగాత్రులను చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనాస్థలంలో 80 మంది రెస్క్యూ వర్కర్లు శిథిలాలను తొలగిస్తున్నారని, మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని మంత్రి ఐవికా డాసిక్ వెల్లడించారు.

## కార్తీకంలో శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

**మొదటి పేజీ తరువాయి..** ఆదేశించారు. ఆర్టీసీ పనితీరు, కార్తికమాసం ఛాలెంజ్, శబరిమల ఆపరేషన్స్, మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై హైదరాబాద్ బస్‌భవన్ నుంచి ఉన్నతాధికారులతో ఆయన దృశ్య మాధ్యమ సమీక్ష నిర్వహించారు. ఆర్టీసీకి కార్తిక మాసం, శబరిమల ఆపరేషన్స్ ఎంతో కీలకమని, భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశంచేశారు. ఈ నెల 15న కార్తిక పౌర్ణమి నేపథ్యంలో తమిళనాడులోని అరుణాచలం వెళ్లే భక్తులకు ప్రత్యేక ప్యాకేజీ అందిస్తున్నామని సజ్జనార్ తెలిపారు. ఏపీలోని పంచారామ క్షేత్రాలకు ప్రతి సోమవారం ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు చెప్పారు. ఈ ప్రత్యేక బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్‌ను వెబ్‌సైట్‌లో చేసుకోవాలని సూచించారు. మరిన్నీ వివరాలకు ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033 సంప్రదించాలన్నారు. బస్ ఆన్ కాంట్రాక్ట్ ఛార్జీలు తగ్గించినట్లు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు.

## హైకోర్టు ఉత్తర్వుల మేరకే కులగణన

**కులగణనతో బీసీల్లో పెనుమార్పులు .. మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**

**కరీంనగర్, నవంబర్2 :** కులగణనతో బీసీల్లో పెనుమార్పులు రాబోతున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ, హైకోర్టు ఉత్తర్వుల మేరకే కులగణన చేస్తున్నామని చెప్పారు. స్థానిక సంస్థలు, ఇతర రంగాల రిజర్వేషన్లపై ఆలోచన చేస్తున్నామని, డిసెంబర్?లో సర్వే నివేదికను ప్రభుత్వం ముందు ఉంచుతామని తెలిపారు. కులగణనపై ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. బీసీ కమిషన్ ఏర్పాటును హైకోర్టు తప్పుబట్టలేదని.. డెడికేషన్ కమిటీ వేయాలని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు సకల జనుల సర్వేను చేపట్టి కనీసం రిపోర్టును కూడా బయటపెట్టలేదని ఎద్దేవా చేశారు.హైకోర్టు ఉత్తర్వుల మేరకు రాష్ట్రంలో కులగణన జరుగుతోందని స్పష్టం చేశారు. సర్వే విషయంలో ఎవరికీ ఎలాంటి అనుమానాలు, అయోమయం అక్కర్లేదని అన్నారు. అందరూ సర్వేకు సహకరించాలని పొన్నం పిలుపునిచ్చారు.

# సాగర్‌లో పర్యాటక శోభ

మహమ్మారి తదితర కారణాలవల్ల వాయిదా పడుతూ వచ్చింది. ప్రస్తుత వర్షాకాల సీజన్లో విస్తృతస్థాయిలో వర్షాలు పడడం వల్ల కృష్ణానది తీరం వెంట, అటు శ్రీశైలం నుండి ఇటు నాగార్జునసాగర్ డ్యాం వరకు గరిష్ట మట్టంలో నీటి లభ్యత ఉండటం వల్ల రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ నాగార్జునసాగర్ నుండి శ్రీశైలం వరకు ఈ బోట్ ప్రయాణాన్ని ప్రారంభించింది. దాదాపు 120 కిలోమీటర్ల దూరం ఉండే ఈ లాంచ్ ప్రయాణానికి మొట్టమొదటి రోజున తెలంగాణ రాష్ట్రం తో పాటు పరిసర రాష్ట్రాల నుండి కూడా పెద్ద ఎత్తున పర్యాటకులు వచ్చారు. నాగార్జున సాగర్ నుంచి నందికొండ మీదుగా ఏలేశ్వరం, సలేశ్వరం, తూర్పు కనుమలు, నల్లమల అటవీ ప్రాంత అందాలను వీక్షించేలా లాంచీ ప్రయాణానికి పర్యాటక శాఖ శ్రీకారం చుట్టింది. మరొక మార్గంలో నాగర్ కర్నూల్ జిల్లా సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచీ సేవలను కూడా పర్యాటకాభివృద్ధి సంస్థ అందుబాటులోకి తీసుకొచ్చింది. కొల్లాపూర్ మండలం సోమశిల తీరంలో 120 మంది ప్రయాణించేలా ఏసీ లాంచీని అధికారులు ప్రారంభించారు. అక్కణ్నుంచి శ్రీశైలం వరకు 120 కిలోమీటర్ల మేర 7 గంటలపాటు ఈ ప్రయాణం ఉంటుంది. లాంచీ ప్రయాణానికి పెద్దలకు రూ.2 వేలు, పిల్లలకు రూ.1,600గా టికెట్ ధరలు నిర్ణయించారు. నాగార్జునసాగర్ డ్యాంలో నీటి మట్టం 575 అడుగులు ఉన్నంత వరకు, ప్రయాణికుల రద్దీని బట్టి శ్రీశైలానికి లాంచీలు నడపనున్నట్లు పర్యాటకాభివృద్ధి సంస్థ తెలిపింది. శ్రీశైలంలో రూమ్, ట్రాన్స్ పోర్ట్ వంటికి ఎవరికి వారే భరించాల్సి ఉంటుంది.

# ప్రచారం కోసమే తెలంగాణ సిఎం మార్పు

**హైదరాబాద్,నవంబర్ 2 :** అక్షరంన్యూస్) తెలంగాణలో సీఎం మార్పుపై బిజెఎల్‌పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై అటు కాంగ్రెస్, ఇటు మంత్రులు భగ్గుమన్నారు. ఈ ప్రచారంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఘాటుగా స్పందించారు. శనివారం మీడియాతో మంత్రి మాట్లాడుతూ... కేవలం ప్రచారం కోసం ఇలాంటి వ్యాఖ్యాలు చేస్తున్నారని కొట్టి పారేశారు. సంక్రాంతి పండగ ముందు సర్పంచ్ ఎన్నికలు జరుగుతాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి త్వరగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇకపోతే తెలంగాణ సీఎం మార్పు ఉండదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వానికి పీరియడ్ ఇంకా నాలుగేండ్ల ఒక నెల ఉందని.. పూర్తి కాలం రేవంత్ రెడ్డినే సీఎంగా ఉంటారని తెలిపారు. ప్రతిపక్షాలు ఏదో ఒకటి మాట్లాడాలి కాబట్టి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఏమైనా చిన్న చిన్నవి ఉంటే అవి టీ కప్పులో తుఫాను మాత్రమే అని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. మంత్రి ఇంకా మాట్లాడుతూ.. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోస్తామన్నారు. గ్రామ సభలు పెట్టి ఇండ్లను మంజూరు చేస్తామని.. నాలుగు విడతల్లో 5 లక్షలు పేమెంట్ చేస్తామన్నారు. ఫౌండేషన్ లెవల్‌కు లక్ష, లెంటల్ లెవల్‌కు 1.25 లక్షలు, స్లాబ్ లెవల్‌కు 1.75 లక్షలు, పూర్తి అయ్యాక లక్ష చెల్లిస్తామన్నారు. 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇంటి నిర్మాణం ఉంటుందన్నారు. సొంత స్థలంలో ఇండ్ల నిర్మాణానికి మొదటి ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. ఆ తర్వాత ప్రభుత్వం స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడతామన్నారు. బీఆర్ఎస్ హయాంలో మంజూరు చేసి నిర్మాణం మొదలు పెట్టిన ఇండ్లకు కూడా సహాయం చేస్తామన్నారు. ఈ నెల 20లోపు ఇందిరమ్మ కమిటీలు లబ్దిదారుల జాబితాను పంపిస్తాయన్నారు. నెలాఖరుకు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక పూర్తి అవుతుందని వెల్లడించారు. ఆ వెంటనే ఇండ్ల నిర్మాణం ప్రారంభిస్తామన్నారు. మొదటి విడతలో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను కేటాయించనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు ఫ్రీ ఇసుక ఇచ్చే అవకాశాలు పరిశీలిస్తామన్నారు. కేంద్ర గృహ నిర్మాణ స్కీం అడాప్ట్ చేసుకుంటున్నామని.. పేద ప్రజలకు అన్యాయం జరగొద్దని కేంద్రం ఎన్ని కండిషన్‌లు పెట్టినా ఒప్పుకుంటున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్లపై కేంద్రం లోగో పెట్టుకోవడానికి కూడా ఒప్పుకున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లింపులు చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలకు కేంద్ర మంత్రులను ఆహ్వానిస్తామన్నారు. రాష్ట్రంలోని ఇద్దరు కేంద్ర మంత్రులను కూడా ఆహ్వానించనున్నట్లు తెలిపారు. ÷ూబోయే నాలుగేళ్లు 20 లక్షల ఇండ్ల నిర్మాణం టా÷-గ్గ÷ట్ పెట్టుకున్నామని.. తల తాకట్టు పెట్టైనా పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. మొదటి విడత ఇండ్లకు 26 వేల కోట్ల భారం ప్రభుత్వంపై పడుతుందన్నారు. తెలంగాణ సీఎంగా ఉన్న రేవంత్ రెడ్డిని వచ్చే ఏడాది మారుస్తారని, ఆయన స్థానంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క లేదా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిని సీఎం చేస్తారంటూ మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ నేత వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యల్లో వాస్తవం లేదని కాంగ్రెస్ నేతలు ఖండిస్తున్నారు.

# ఉగ్రవాదులను ప్రాణాలతో పట్టుకోవాలి

**వివాదంలో ఫరూక్ అబ్దుల్లా వ్యాఖ్యలు**

**శ్రీనగర్, నవంబర్2 :** నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ అధ్యక్షుడు, జమ్ము కశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లా వివాదంలో చిక్కుకున్నారు. ఉగ్రవాదుల గురించి ఆయన చేసిన వ్యాఖ్యలే ఇందుకు కారణం. ఉగ్రవాదులను అంతమొందించడానికి బదులుగా ప్రాణాలతో పట్టుకోవాలని ఆయన సూచించడం పెను దుమారం రేపింది. ఉగ్రవాదులను ప్రాణాలతో పట్టుకుంటే బుద్గామ్?లో జరిగిన కాల్పుల వెనుక ఉన్న మాస్టర్ మైండ్‌ను కనిపెట్టొచ్చని ఆయన సూచించారు. జమ్మూ కశ్మీర్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్రలో భాగంగా ఈ ఉగ్ర కాల్పులు జరిగాయేమోనని అనుమానంగా ఉందని ఆయన సందేహం వ్యక్తం చేశారు. వలస కార్మికులపై జరిగిన ఈ కాల్పుల ఘటనపై విచారణ జరపాలని, టెర్రరిస్టులను ప్రాణాలతో పట్టుకుంటే ఈ ఉగ్రదాడుల వెనుక ఎవరున్నారో విచారణ జరిపి తెలుసుకోవచ్చని ఆయన చెప్పుకొచ్చారు. ఒమర్ అబ్దుల్లా ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు ఏదైనా ఏజెన్సీ ఈ కుయుక్తులకు పాల్పడుతుందేమోననే కోణంలో తాము విచారణ చేస్తామని ఫరూక్ అబ్దుల్లా తెలిపారు. జమ్ము కశ్మీర్ లోని బుద్గామ్ జిల్లాలో యూపీకి చెందిన ఇద్దరు వలస కార్మికులు ఉగ్రవాదుల కాల్పుల్లో మృతి చెందిన సంగతి తెలిసిందే. కశ్మీర్ వ్యాలీలో అమాయకులైన వలస కార్మికులపై గత రెండు వారాల్లో నాలుగు సార్లు ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. జమ్మూకాశ్మీర్?లోని గందర్ బాల్ జిల్లా గగాంగిర్ వద్ద టెర్రరిస్టులు జరిపిన కాల్పుల్లో ఏడుగురు చనిపోయిన ఘటన ఉగ్రమూకల దుశ్చర్యకు అద్దం పట్టింది. మృతుల్లో ఒక డాక్టర్, ఐదుగురు వలస కార్మికులు ఉన్నారు. గుండ్ ప్రాంతంలో సొరంగాన్ని నిర్మించే పనిలో కార్మికులు ఉండగా టెర్రరిస్టులు కాల్పులు జరిపారు. ఈ అటాక్?లో ఇద్దరు స్పాట్?లోనే చనిపోగా, మరో ఐదుగురు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు.

# దేశవ్యాప్తంగా కులగణన జరగాల్సిందే

- కాంగ్రెస్ దీనికి కట్టుబడి ఉంది
- కులగణనపై సలహాలు, సూచనలు తీసుకుంటం
- సంక్షేమం అంటే కాంగ్రెస్ పార్టీ పేటెంట్
- కులగణన కారక్రమం కోసం 5న రాహుల్ రాక
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్

**హైదరాబాద్, నవంబర్2** అక్షరంన్యూస్)

దేశవ్యాప్తంగా కులగణన జరగాలన్నది తమ పార్టీ నిర్ణయమని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. నవంబర్ 5న బోయినపల్లిలోని మహాత్మా గాంధీ ఐడియాలాజీ సెంటర్‌లో కులగణనపై సలహాలు, సూచనల కోసం నిర్వహించే కార్యక్రమంలో కాంగ్రెస్?అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ చీఫ్?ఖర్గే పాల్గొంటారని పేర్కొన్నారు. కులగణన పక్రియకు సంబంధించిన వివరాలు తెలుసుకుంటారని చెప్పారు. గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడుతూ.. 'సీఎం రేవంత్ రెడ్డి ఉండగా మళ్లీ కొత్త ముఖ్యమంత్రి ప్రస్తావన ఎందుకు వస్తుందన్నారు. తెలంగాణ ప్రజల నమ్మకానికి అనుగుణంగా మేం ప్రజా పాలన అందిస్తున్నం. బీజేపీలో మహేశ్వర్ రెడ్డికి గౌరవం లేదు. ఆయనకు అక్కడ కనీసం సీటు కూడా లేదు. కిషన్ రెడ్డికి, మహేశ్వర్ రెడ్డికి పచ్చి గడ్డి వేస్తే భగ్గుమంటుందని అంటారు. పక్క పార్టీల గురించి మేం మాట్లాడం. కాంగ్రెస్ లో ఉన్న ప్రజాస్వామ్యం.. స్వేచ్ఛ వేరే పార్టీలో ఉండదు. ప్రధాని మోదీ ఇస్తానన్న సంక్షేమ పథకాలు.. ఉద్యోగాలు ఏవి..? సంక్షేమం అంటే కాంగ్రెస్ పార్టీ పేటెంట్. పీసీసీ తరుపున అన్ని పార్టీలను పిలిచి ఆల్ పార్టీ మీటింగ్ నిర్వహించి సలహాలు తీసుకుంటాం. కుల గణన సర్వే ఎక్కడ బ్రేక్ లేకుండా జరగాలి అనేదే ప్రభుత్వం ఆలోచన. కేసీఆర్ కి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే.. సమగ్ర కుటుంబ సర్వే రిపోర్ట్ ఎందుకు బయటపెట్టలేదని ప్రశ్నించారు.

# కులగణనతో అన్ని వర్గాలకు న్యాయం

**ఐదు, పదేళ్లకోమారు గణన అవసరం**

**ఎంపి గడ్డం వంశీకృష్ణ స్పష్టీకరణ**


**మంచిర్యాల, నవంబర్2 :** అక్షరంన్యూస్) )

కులగణనతో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. ప్రతి ఐదు, పదేండ్లకోసారి జనాభా, కుల గణన చేపట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ప్రభుత్వ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై వివిధ కుల సంఘాల నాయకులతో సమీక్ష నిర్వహించారు.
ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ.. 'రాష్ట్ర ప్రభుత్వం కుల గణన చేపట్టడం సంతోషకరం. ఆయా సామాజిక వర్గాల జనాభా ప్రాతిపదికన ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి పథకాలు అమలు చేయడానికి అవకాశం ఉంటుంది. తద్వారా బడుగు, బలహీన వర్గాలకు సమాన న్యాయం చేకూరుతుంది. రాష్ట్రంలో గత పదేండ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇయ్యలే. కులగణన కార్యక్రమాన్ని సక్సెస్ చేస్తే తెలంగాణ దేశానికి రోల్ మోడల్ గా మారుతుంది' అని తెలిపారు. కులగణన అంశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. మంచిర్యాల వెళ్తున్న ఎంపీ వంశీకృష్ణ పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్?బీ గెస్ట్ హౌజ్ లో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్?తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు ఎంపీని శాలువాలతో సన్మానించారు. అనంతరం ఎంపీ కులగణనపై మీడియాతో మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగాలని కులగణన చేపట్టడం జరిగిందన్నారు. దేశంలోనే కుల గణన చేపట్టిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ ఖ్యాతి గడించనుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే మక్కా న్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ పేద, బలహీన వర్గాల వారు అత్యున్నత స్థాయికి వెళ్లడానికి కుల గణన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు.

# సర్వేలో సమగ్రత లోపించరాదు !

**హైదరాబాద్, నవంబర్2** (అక్షరం న్యూస్:-

ఓ దశాబ్దం క్రితం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డ తరవాత...కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక సమగ్ర సర్వే అనేది ఒకటి చేపట్టారు. అప్పుడు ప్రజలకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించారు. ఇప్పుడు మరోమారు కులగణన చేపట్టబోతున్నారు. ఆనాటి సర్వే వివరాలు ఏమయ్యాయో అని నేటి ప్రభుత్వం చెబుతోంది. సర్వే వివరాలను కూడా ఏం చేశారో నాటి కెసిఆర్ సర్కార్ లోని అధికారులు కూడా చెప్పడం లేదు. ప్రభుత్వం అంటే ఇది కాంగ్రెస్, కెసిఆర్ వ్యవహారం కాదు. ఇది ప్రజలకు సంబంధించిన వ్యవహారం . ఆనాడు సర్వేలో పాల్గొన్న అధికారులు ఉన్నారు. ఆ వివరాలు ఏమయ్యాయో నిలదీయాలి. అలాగే సర్వ ఏ వివరాలను పబ్లిక్ డాక్యుమెంట్ చేయాలి. కంప్యూటర్‌లో నిక్షిప్తం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలి. ప్రభుత్వాలు తమ ఇష్టానుసారంగా కార్యక్రమాలు చేపట్టడం, దాచి పెట్టడం సరికాదు. రోజు ట్విట్టర్ లేదా, మీడియా ముందు అనేక విషయాలు పంచుకుంటున్న కెటిఆర్, హరీష్ రావులు, వారి అనుచరగణం ఆనాటి సర్వే వివరాలను వెల్లడించాలి. ఎక్కడ ఏం చేశారో చెప్పాలి. ఇది ప్రజల డిమాండ్‌గా గుర్తించాలి. ఎందుకంటే ప్రభుత్వం బిసి కులగణనతో మారోమారు జనంలోకి వెళుతున్న వేళ గతంలో చేపట్టిన సర్వే వివరాలను వెల్లడించాలి. ఇదేమీ రహస్య డాక్యుమెంట్ కాదని గుర్తించాలి. అలాగే ఇది తమ వ్యక్తిగతం అనుకోవడానికి కూడా లేదు. దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈనెల 6వ తేదీ నుంచి ఇంటింటికి సమగ్ర సర్వే కు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దపడింది. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులాల సర్వే ఆధారంగా కులగణనను చేపట్టనుంది. ఈ నేపథ్యంలోనే దీనికోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేస్తోంది. అందులో భాగంగా ఇష్టపికే బిసి కమిషన్, పిసిసి ఎవరి స్థాయిలో వారు సమావేశాలు నిర్వహిస్తున్నారు. పనిలో పనిగా సర్వేలో అన్న వివరాఉల రాబట్టాలి. కులాలతో పాటు,ప్రజల ఆర్థిక స్థితిగతులు, నిరుద్యోగులు సంఖ్య, అక్షరాస్యుల సంఖ్య, రేషన్ కార్డుల వివరాలు ఇలా మొత్తం వివరాలు సేకరించాలి. దీంతో ప్రజలకు ఏ పథకం అందాలో..అందకూడదో కూడా తెలుసుకునే అవకాశం వస్తుంది. ప్రజల సొమ్ముతో అనేక పథకాలు ప్రవేశ పెట్టిన ప్రభుత్వం..అవి సక్రమంగా పేదలకు అందుతున్నాయో లేదో కూడా తెలుసుకోవాలి. దుబారా అవుతుంటే గుర్తించాలి. ఇందిరమ్మ ఇళ్లు ఇసతామంటున్న క్రమంలో ఇళ్లు లేని వారి ఆర్థిక స్థితిగతులను కూడా గుర్తించాలి. ఈ సర్వే దేశానికి దిక్సూచి కావాలని



కోరుకుంటున్న సిఎం రేవంత్ అందుకు అనుగుణంగానే సర్వేకు సంబంధించిన విధివిధానాలు ఉండేలా చూసుకోవాలి.అన్ని జిల్లాల్లో ఈ సర్వేపై సమావేశాలు నిర్వహించి కాంగ్రెస్ శ్రేణులను అందుకు సమాయత్తం చేయాలి. పిసిసి అధ్యక్షుడు ఇప్పటికే అన్ని జిల్లాల డిసిసి అధ్యక్షులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలోనే డిసిసి అధ్యక్షులు, మంత్రులు,ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, పోటీ చేసిన అభ్యర్థులు,టిపిసిసి ఆఫీస్ బేరర్లు, కార్పొరేషన్ చైర్మన్‌లు, వ్యవసాయ మార్కెట్, దేవాలయ, గ్రంథాలయ కమిటీలు, సీనియర్ నాయకులు కూడా సర్వేలో పాల్గొని ఆయా జిల్లాల్లో కులగణన ప్రాధాన్యత, ప్రచార అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. కులగణన కోసం ప్రభుత్వం ఇప్పటికే జీఓ నెం 199 ద్వారా బిసి కమిషన్ చైర్మన్‌గా నిరంజన్‌ను, రాపోలు జయ ప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మిలను మెంబర్లుగా నియమించింది. ఇక రాష్ట్ర ప్లానింగ్ డిపార్ట్ మెంట్‌ను నోడల్ డిపార్ట్ మెంట్‌గా ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో వెనుకబడిన తరగతులు, ఎస్సీ, ఎస్టీ పౌరులతో పాటు ఇతర బలహీనవర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలపై ప్రణాళికలు రచ్చించి వాటిని అమలు చేయడం కోసం ఫిబ్రవరిలోనే శాసనసభలో ఈ సర్వే కోసం ప్రభుత్వం ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఇంటింటికి సమగ్ర సర్వే ,కులగణనను సంబంధించిన

ప్రశ్నావళిని ప్రభుత్వం విడుదల చేసింది. మొత్తం 56 ప్రధాన ప్రశ్నలతో పాటు 19 అనుబంధ ప్రశ్నలతో కలిపి మొత్తం 75 ప్రశ్నలను ఖరారు చేసింది. పార్ట్-1లో యజమాని, కుటుంబ సభ్యుల వ్యక్తిగత వివరాలకు సంబంధించి 58 ప్రశ్నలుండగా పార్ట్-2లో కుటుంబ వివరాలకు సంబంధించి 17 ప్రశ్నలున్నాయి. మొత్తం 7 పేజీల్లో వీటిని పూరించాల్సి ఉంటుంది. కుటుంబ యజమానితో పాటు కుటుంబంలోని సభ్యుల వ్యక్తిగత వివరాలను ప్రభుత్వం సేకరించనుంది. పార్ట్-1లో వ్యక్తిగత వివరాల్లో మతం, సామాజిక వర్గం, కులం, ఉప కులంతో పాటు మాతృభాష, వైవాహిక స్థితి, పాఠశాల రకం, విద్యార్హత, ఉద్యోగం, ఉపాధి, కుల వృత్తి, వార్షిక ఆదాయం, ఐటి రిటర్న్, స్థిరాస్తులు, ధరణి పాసుబుక్ నెంబర్, రిజర్వేషన్‌తో పొందిన ప్రయోజనాలు, గత ఐదేళ్లలో ప్రభుత్వం నుంచి లబ్దిపొందిన సంక్షేమ పథకాల పేర్లు, రాజకీయ నేపథ్యం, వలస వివరాలను సేకరిస్తారు. ఇందులో ఇంకా ఏమైనా వివరాలు అవసరమో గుర్తించాలి. ఈ గణన తెలంగాణ అభివృద్ధికి కేంద్రంగా కావాలి. ప్రభుత్వానికి ఓ సమగ్రమైన నివేదికలా ఉండాలి. ఏ కార్యక్రమం చేపట్టాలన్నా, పథకాలు రచించాలన్నా ఇదో నిఘంటువులా ఉండాలి. ఇకపోతే కుటుంబ వివరాలు పార్ట్-2లో నమోదు చేస్తారు. ఇందులో గత ఐదేళ్లలో తీసుకున్న రుణాల వివరాలు, పశుసంపద, స్థిరాస్తి, చరాస్తి వివరాలు, రేషన్ కార్డు నెంబర్, నివాస గృహం రకం, మరుగుదొడ్డి, గ్యాస్ కనెక్షన్ వివరాలు తెలపాల్సి ఉంటుంది. ఆధార్ వివరాలు తప్పనిసరి కాదని ఇందులో స్పష్టం చేశారు. సమగ్ర కుటుంబ సర్వే లాంటి ప్రశ్నలనే ప్రభుత్వం ఇందులో పొందుపరిచింది. అయితే ఆధార్ కూడా పొందు పర్చాలి. ఓటరు వివరాలను కూడా పొందుపరిస్తే మంచిది.

గత ప్రభుత్వంలో జరిగిన సర్వేలో 8 అంశాలు, 94 ప్రశ్నలు చేరుస్తూ 2014 ఆగస్టు-19వ తేదీన సమగ్ర కుటుంబ సర్వే ద్వారా రాష్ట్రంలోని కోటి గృహాలు, 3.68 కోట్ల జనాభాకు సంబంధించి ఆర్థిక సామాజిక వివరాలను సేకరించింది. ఆ వివరాలు లేవంటున్నారు. అప్పటితో పోలిస్తే ఈ కులగణన సర్వేలో దాదాపు 90శాతం ప్రశ్నలు మళ్లీ పునరావృతం అయ్యాయి. కుటుంబసభ్యుల అనారోగ్య వివరాలు అందులో ఉండగా ఇప్పుడు కులాలకు సంబంధించిన ప్రశ్నలు అదనంగా ఉన్నాయి. గతంలో ఆధార్ వివరాల నమోదు తప్పనిసరి చేయగా ఇప్పుడు ఐచ్ఛికంగా ఉంచారు. అయితే సర్వే అన్నప్పుడు ఒక్కో కుటుంబానికి సంబంధించిన అన్ని వివరాలు తీసుకుంటేనే సమగ్రంగా ఉంటుంది. అలాగే భూములు, పశువువల వివరాలు కూడా కుటుంబ సభ్యుల ద్వారానే తెలుస్తాయి అవి కూడా సేకరించాలి. అప్పుడే సమగ్ర సర్వేకు అర్థం ఉంటుంది. ఈ దిశగా సర్వే విధానాలతో ముందుకు సాగితే మంచిది.

# కులగణనకు భారీగా కసరత్తు

**సమగ్ర వివరాలు సేకరణ దిశగా అడుగులు**

**ప్రజలు సహకరిస్తే సజావుగా సర్వే**

హైదరాబాద్,నవంబర్2అక్షరం న్యూస్:-

నవంబర్ 6వ తేదీ నుంచి ప్రారంభమయ్యే బిసి కులగణన సర్వే ఈనెల 30వ తేదీలోపు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే 85 వేల మంది ఎన్యూమరేటర్లు ప్రజల నుంచి సమాచారాన్ని సేకరించనున్నారు. ప్రతి 10 మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్‌వైజర్‌ను ప్రభుత్వం నియమించింది. ఇక గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులు సైతం ఈ కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించనున్నారు. వీరితో పాటు పాఠశాల ఉపాధ్యాయులను కూడా ఈ సర్వేకు వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. పాఠశాల వేళలు అయిపోయిన తరువాత ఒక్కో ఉపాధ్యాయుడు ప్రతిరోజు 5 నుంచి 7 ఇళ్లను సందర్శించనున్నారు. ఈ నేపథ్యంలోనే ఎన్యుమరేటర్‌లకు, సూపర్‌వైజర్‌లకు, ఇతర సిబ్బందికి ఆకర్శణీయమైన వేతనాన్ని చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే సర్వే జరిగే ప్రతి గ్రామంలో ముందుగా డప్పు చాటింపు వేయించాలని, సర్వే నిర్వహించే సమయంలో కలెక్టర్‌లు క్షేత్రస్థాయిలో తిరిగి తనిఖీలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. గ్రేటర్ హైదరాబద్ పరిధిలో 21 వేల మంది ఎన్యుమరేటర్‌లను ప్రభుత్వం వినియోగించుకుంటుంది.రాష్ట్రంలో కులగణనను చాలా పకడ్బందీగా నిర్వహిస్తామని తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ కూడా స్పష్టం చేశారు. ఈ కులగణన సందర్భంగా తప్పుడు సమాచారం ఇచ్చినా.. తప్పుడు సమాచారం నమోదు చేసినా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కులగణన సర్వే సందర్భంగా కులం పేరు తప్పుగా నమోదు చేయించుకుంటే క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. కులగణన బృహత్తర కార్యక్రమమని, ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాటి కేసీఆర్ సారథ్యంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ఎక్కడ ఉందో తెలియదని అన్నారు. ఆ వివరాలు ఏమయ్యాయో ఆ దేవుడికే తెలుసునన్నారు. అయితే ఆనాటి వివరాలు తెలియవని అంటే సరిపోదు. అవి ఏమయ్యాయో తెలుసుకునే ప్రయత్నం చేయాలి. సర్వేలో కేవలం బిసి జనాభా గురించి కాకుండా రాష్ట్ర సమగ్ర అభివృద్దిని దృష్టిలో పెట్టుకుని అన్ని వివరాలు సేకరిస్తే మంచిది. ఈ గణన ద్వారా బీసీలతో పాటు అన్ని కులాల జనాభా లెక్కలు, వారి ఆర్థిక స్థితిగతులు తెలుస్తాయి. సర్వే సక్రమంగా జరిగేలా చూడాలి. 80వేల నుంచి 90వేల మంది ఎన్యుమరేటర్లు జనగణనలో పాల్గొంటారు. ఎవరూ దీన్ని రాజకీయం చేయొద్దు. అపోహలు, ఆటంకాలు సృష్టించడం మంచిది కాదని నిరంజన్ అన్నారు. సర్వేకు వచ్చే సిబ్బందికి సమగ్రమైన వివరాలు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ కులగణన అనేది ఎక్స్ రే మాత్రమే కాదని.. హెల్త్ చెకప్ లాంటిందని కూడా సీఎం రేవంత్ అభివర్ణించారు. అందువల్ల అసమగ్రతకు తావు లేకుండా సాగాల్సి ఉంటుంది.

## శ్రీశైల మల్లన్న ఆలయంలో కార్తీక మాసోత్సవాలు


**నెల రోజులపాటు గర్భాలయ దర్శనాల నిలిపివేత**

శ్రీశైలం,నవంబర్2 అక్షరం న్యూస్:-



అష్టాదశ శక్తిపీఠాల్లో ఒకటైన శ్రీశైల మల్లన్న ఆలయంలో కార్తీక మాసోత్సవాలు ప్రారంభమయ్యాయి. శనివారం నుంచి డిసెంబర్ 1 వరకు కార్తీక మాసోత్సవాలను నిర్వహించనున్నారు. ఆధ్యాత్మికంగా దివ్యమైనదిగా భావించే ఈ మాసంలో మల్లికార్జున స్వామివారి దర్శనానికి లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. ఈనేపథ్యంలో నెల రోజులపాటు గర్భాలయ దర్శనాల ను అధికారులు నిలిపివేశారు. అదేవిధంగా శని, ఆది, సోమవారాల్లో మలన్న స్పర్శదర్శనాన్ని కూడా బంద్ చేశారు. మంగళవారం నుంచి శుక్రవారం వరకు సామూహిక అభిషేకాలు, స్పర్శ దర్శనాలు యధావిధిగా కొనసాగుతాయి. కార్తికమాసంలో దీపాలు వెలిగించడాన్ని భక్తులు శుభప్రదంగా భావిస్తారు. ఈ నేపథ్యంలో ఆలయ ఉత్తర మాఢ వీధుల్లో మట్టి దీపాలు వెలిగించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. కార్తీకమాస పర్వదినాలు, సెలవు రోజులలో భక్తుల సంఖ్య అధికంగా ఉండే అవకాశం ఉంది. కావున భక్తులందరికీ సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు వీలుగా కార్తీక మాసమంతా కూడా గర్భాలయ ఆర్జిత అభిషేకాలను పూర్తిగా నిలిపివేశారు. అలాగే కార్తీకమాస రద్దీ రోజులలో అనగా శని, ఆది, సోమ వారాలు శుద్ధ ఏకాదశి, కార్తీక పూర్ణిమ మొదలైన రోజులు స్వామివారి స్పర్శదర్శనం పూర్తిగా నిలిపివేశారు. ఈ రద్దీ రోజుల్లో సామూహిక ఆర్జిత అభిషేకాలను కూడా నిలిపివేశారు. కార్తీకమాసంలో ఉచిత స్పర్శదర్శనం తాత్కాలికంగా రద్దు చేశారు. సాధారణ రోజుల్లో రోజుకు మూడు విడతలుగా స్పర్శదర్శనం, మూడు విడతలుగా సామూహిక ఆర్జిత అభిషేకాలకు అవకాశం కల్పించబడుతుంది. కాగా భక్తులు స్పర్శదర్శనం టికెట్లను, ఆర్జిత అభిషేకాల టికెట్లను ఆన్‌లైన్‌లో మాత్రమే పొందవలసి ఉంటుంది. ఇప్పటికే నవంబర్ నెల టికెట్ల కోటాను దేవస్థానం వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచడం జరిగింది. టికెట్ల లభ్యతను బట్టి ప్రారంభ సమయానికి కంటే ఒక గంట ముందు వరకు కూడా భక్తులు ఆన్‌లైన్ ద్వారా టికెట్లను పొందే అవకాశం కల్పించబడింది. టికెట్లను వెబ్‌సైట్ ద్వారా పొందవచ్చు లేదా మొబైల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకుని కూడా టికెట్లు పొందవచ్చు.

# తారాస్థాయికి అమెరికా అధ్యక్ష ఎన్నికలు





**జాతీయ అందర్జాతీయ పరిణామాలపై ప్రకటనలు**

**పోటాపోటీగా విమర్శలతో పదునెక్కుతున్న ప్రచారం**

వాషింగ్టన్,నవంబర్2(అక్షరం న్యూస్:-

అమెరికా అధ్యక్ష ఎన్నికలు తారాస్తాయికి చేరుకున్నాయి. మరి కొద్ద ఇరోజుల్లో ఎన్నిక జరుగనున్న నేపథ్యంలో ప్రధాన అభ్యర్థులు ట్రంప్, కమలా హారిస్ ప్రచారం ఉధృతం చేశారు. తాజాగా దేశ ఆర్థిక విధానాలపై ప్రకటనలు చేస్తున్నారు. విదేవాంగ విధానంపైనా మాట్లాడు తున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో తాను విజయం సాధించి అధికారంలోకి వస్తే దేశంలో సరికొత్త ఆర్థిక అద్భుతాన్ని సృష్టిస్తానని రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ అన్నారు. మిచిగాన్‌లోని డెట్రాయిట్‌లో జరిగిన ప్రచార ర్యాలీలో ఆయన మాట్లాడుతూ డెమోక్రటిక్ అభ్యర్థి కమలాహారిస్ ఆర్థిక విధానాల్లో పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శించారు. ఆమె విఫల ఆర్థిక అజెండా కారణంగా ఇటీవలే ప్రైవేటురంగంలో 30 వేల ఉద్యోగాలు తుడిచిపెట్టుకుపోయాయన్నారు. తయారీరంగంలోనూ దాదాపు 50వేల ఉద్యోగాలు కోల్పోయామని పేర్కొన్నారు. హారిస్ అధికారంలోకి వస్తే ఆర్థికవ్యవస్థ విపత్తులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. 'హారిస్ విధానాలు దేశాన్ని నాశనం చేసేలా ఉన్నాయి. వాటివల్ల అమెరికన్ కార్మికులు మునిగిపోతున్నారు. ఆమె ఒక రాడికల్ లెఫ్ట్ మార్క్సిస్ట్, ఎఅఇని రద్దు చేస్తానని, మీ తుపాకులు జప్తు చేస్తానని ప్రతిజ్ఞ చేసింది. కాని నేను మాత్రం దేశంలో ఉన్న ద్రవ్యోల్బణాన్ని అంతం చేస్తానని, పన్నులు

తగ్గిస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. వేలకొద్దీ కర్మాగారాలను అభివృద్ధి చేస్తాను. నా పాలనలో హింసాత్మక నేరాలు జరగకుండా అణచివేస్తాను' అని పేర్కొన్నారు. దేశ సమస్యలే కాకుండా ప్రపంచదేశాల పరిస్థితులను నిరంతరం గమనిస్తుంటానని డొనాల్డ్ ట్రంప్ అన్నారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలను నివారించడానికి, రష్యా- ఉక్రెయిన్‌కు మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ఆపడానికి ప్రయత్నిస్తానన్నారు. మూడో ప్రపంచయుద్ధం రాకుండా నిరోధిస్తానని హామీ ఇచ్చారు. అమెరికా సైన్యాన్ని బలోపేతం చేయడానికి, ఆధునికీకరించడానికి తగిన చర్యలు తీసుకుంటామని ట్రంప్ అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద క్షిపణి రక్షణ కవచాన్ని నిర్మిస్తామన్నారు. పిల్లలు, యువతకు దేశాన్ని, మన చరిత్రను, జెండాను గౌరవించడం నేర్పిస్తానన్నారు. జెండాను అగౌరవపరిచినవారికి ఒక ఏడాది జైలు శిక్ష విధిస్తానని పేర్కొన్నారు. దేశ పౌరుల మతపరమైన స్వేచ్ఛను, వాక్ స్వాతంత్యాన్ని పునరుద్ధరిస్తానన్నారు. దేశ సరిహద్దులను కాపాడుకుంటూ అక్రమ వలసలను నివారిస్తామని ట్రంప్ అన్నారు. ఇకపోతే ట్రంప్ విధానాలను కమలా ఎండగుడుతున్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమెరికా ప్రజల్లో విద్వేషాలు రేకెత్తిస్తున్నారని డెమోక్రాటిక్ అభ్యర్థి కమలాహారిస్ అన్నారు. అమెరికాకు ట్రంప్ కంటే మెరుగైన అధ్యక్షుడు అవసరమని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఇక్కడి ప్రజల పాత్ర, బాధ్యతలను అర్థం చేసుకొనే వ్యక్తి వారికి కావాలని, ప్రపంచానికే ఆదర్శంగా కనిపించే నాయకుడు అమెరికా అధ్యక్షుడిగా ఉండాలని ఆమె పేర్కొన్నారు. కానీ ట్రంప్ అమెరికన్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కాకుండా తన రాజకీయ ప్రత్యర్థులపై ప్రతీకారం తీర్చుకోవడంపై దృష్టిపెడతారని హారిస్ అన్నారు.

# ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కార్తీక శోభ

**శైవ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు**

**నదీస్నానాలకు ప్రాధాన్యం**

హైదరాబాద్,నవంబర్2(అక్షరం న్యూస్:-

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కార్తీక శోభ సంతరించుకుంది. శనివారం నుంచి కార్తీక ప్రవేశంతో శైవాలయాలు కిటకిటలాడాయి. అలాగే నదీతీరాలు, సముద్ర తీరాల్లో పవిత్ర స్నానాలకు ప్రజలు చేరుకున్నారు. నదీతీర శైవ క్షేత్రాలు కార్తికమాసం శోభను సంతరించుకున్నాయి. కార్తికమాసం తొలిరోజు కావడంతో శనివారం తెల్లవారుజాము నుంచి మహిళలు, భక్తులు ఆలయాలకు పోటెత్తారు. మహాశివునికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ముక్కంటి సన్నిధిలో దీపాలు వెలిగిస్తున్నారు. భద్రాచలంలో పవిత్ర గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు.. కార్తిక దీపాలు వదులుతున్నారు. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. వేములవాడలోని రాజరాజేశ్వరస్వామి వారి ఆలయంలో కార్తిక వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. స్వామివారి కల్యాణ మండపంలో కార్తిక పురాణ ప్రవచనం గావిస్తున్నారు. రాజన్న దర్శనానికి భక్తులు బారులు తీరారు. సాయంత్రం సామూహిక కార్తిక దీపోత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. గోదావరి, కృష్ణా తీరంలోని శైవాలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. వేకువజామునే స్వామివారిని దర్శించుకున్న భక్తులు, కార్తిక దీపాలు వెలిగించారు. కాగా, కార్తికమాసం సందర్భంగా భక్తుల కోసం పంచారామాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతున్నది. వివిధ డిపోల నుంచి అన్నవరం, కాళేశ్వరం, శ్రీశైలం, అరుణాచలం, వేములవాడతోపాటు ప్రసిద్ధ శివాలయాలకు ప్రత్యేక సర్వీసులు ఏర్పాటుచేసింది. శ్రీశైలం, శ్రీకాళహస్తి, అన్నవరం, పట్టిసీమ, ద్రాక్షారామం, సామర్లకోట తదితర క్షేత్రాల్లో భక్తులు ఉదయం నుంచే దర్శనాలకు వచ్చారు.

## 13న తిరుమలలో కైశిక ద్వాదశి

### సూర్యోదయానికి ముందే మాడవీధుల్లో ఊరేగింపు

తిరుమల,నవంబర్2(అక్షరం న్యూస్

తిరుమలలో నవంబరు 13వ తేదీన కైశిక ద్వాదశి పర్వదినాన్ని పురస్కరిం చుకొని శ్రీవారి ఆలయంలో సాలకట్ల కైశిక ద్వాదశి ఆస్థానాన్ని టిటిడి ఘనంగా నిర్వహించనుంది. వేంకటతురైవార్, స్నపనబేరంగా పిలిచే ఉగ్రశ్రీనివాసమూర్తిని శ్రీదేవి భూదేవి సమేతంగా ఒక్క కైశిక ద్వాదశి రోజు మాత్రమే సూర్యోదయానికి ముందు మాడవీధులలో ఊరేగిస్తారు. చారిత్రక వివరాలలోనికి వెళితే కైశిక ద్వాదశిని ప్రబోధనోత్సవం అని, ఉత్తానద్వాదశి అని కూడా వ్యవహరిస్తారు. వివిధ గ్రంథాల్లో పేర్కొన్న విధంగా స్థితికారుడైన శ్రీమహావిష్ణువును మేల్కొల్పే పర్వదినాన్ని కైశికద్వాదశిగా వ్యవహరిస్తారు. శ్రీమహావిష్ణువు ఆషాఢశుక్ల ఏకాదశినాడు గాఢ నిద్రలోకి వెళ్ళారు. కైశికద్వాదశినాడు ఆయనను మేల్కొల్పు చేయడం రివాజు. సాక్షాత్తు శ్రీ మహావిష్ణువు స్వరూపంగా భావించే కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైవున్న శ్రీవారి ఆలయంలో కైశికద్వాదశి మహోత్సవాన్ని ప్రతిఏటా టిటిడి

ఘనంగా నిర్వహిస్తుంది.పురాణాల ప్రకారం శ్రీవైష్ణవ క్షేత్రాల్లో నిర్వహించే ముఖ్యమైన పర్వదినాల్లో కైశికద్వాదశి ఒకటి. శ్రీ వరాహ స్వామి కైశికపురాణంలోని 82 శ్లోకాలతో శ్రీ భూదేవికి కథగా చెప్పిన రోజును కైశిక ఏకాదశిగా పిలుస్తారు. ఈ కథ ఆధారంగా కైశిక ద్వాదశి ప్రత్యేకతను సంతరించుకుంది. కైశికద్వాదశి పురాణ నేపథ్యం విశేష ఘట్టాలతో కూడుకున్నది. శ్రీనంబదువాన్ (సత్యమూర్తి) అనే భక్తుడు స్వామివారికి కైశిక రాగంలో అక్షరమాలను నివేదించడానికి వెలుతుండగా మార్గమధ్యంలో ఒక బ్రహ్మరాక్షసుడు తారసపడి తినేస్తానన్నాడు. అందుకు నంబదువాన్ సమాధానంగా తాను ప్రస్తుతం శ్రీవారికి సంకీర్తనార్చన చేయడానికి వెళుతున్నానని తప్పక తిరిగివచ్చి ఆ బ్రహ్మరాక్షసుని క్షుద్బాధను తీరుస్తానని ప్రమాణం చేశాడు. అన్న ప్రకారం స్వామివారికి కైశిక రాగంలో అక్షరమాలను నివేదించి బ్రహ్మరాక్షసుని చెంతకు వచ్చాడు. భక్త నంబదువాన్ భక్తికి, సత్యనిరతికి ముగ్ధుడై స్వామివారు మోక్షం ప్రసాదించారు. ఈ విధంగా ఉత్తానద్వాదశికి కైశికద్వాదశి అనే నామకరణం కలిగింది. 14వ శతాబ్దంలో ఉగ్రశ్రీనివాసమూర్తి ఊరేగింపు జరుగుతూ ఉండగా సూర్య కిరణాలు స్వామివారి విగ్రహం మీద పడగానే భాగీ అగ్ని ప్రమాదం జరిగింది. అప్పటి నుండి సూర్యోదయానికి ముందే ఊరేగింపు నిర్వహిస్తున్నారు. ఉగ్రశ్రీనివాసమూర్తిని శ్రీదేవి భూదేవి సమేతంగా సూర్యోదయానికి ముందే తెల్లవారుఝామున ఆలయ అర్చకులు తిరుమాడ వీధులలో ఊరేగిస్తారు. అనంతరం ఆలయం లోపల ఉదయం 6 నుండి ఉదయం 7.30 గంటల వరకు కైశిక ద్వాదశి ఆస్థానాన్ని పురాణ పారాయణం ద్వారా ఘనంగా నిర్వహిస్తారు. దీనితో సాలకట్ల కైశికద్వాదశి ఉత్సవం పూర్తవుతుంది.

## గుంతల రహిత రహదారులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే పులివర్తి నాని

- పాకాల మండలం, ఇ-పాలగుట్టపల్లి పంచాయతీ, శేషాపురం నుంచి ప్రారంభం...
- శేషాపురంలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ కు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే పులివర్తి నాని
- ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పులివర్తి నాని, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ లు...
- సంక్షేమం, అభివృద్ధి సమపాలనలో తీసుకెళ్లడమే ప్రభుత్వ ధ్యేయం: జిల్లా కలెక్టర్...



పాకాల నవంబర్ 2 అక్షరం న్యూస్ తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం,పాకాల మండలం, నియోజకవర్గంలో అభివృద్ధికి సూచికలుగా గుంతల రహిత రహదారులను ఏర్పాటు చేసేందుకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ లు కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. పాకాల మండలం ఇ-పాలగుట్ట పల్లి పంచాయతీ, శేషాపురం నుంచి గుంతల రహిత రహదారుల కార్యక్రమంను భూమిపూజ చేసి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే పులివర్తి నాని శనివారం ప్రారంభించారు. శేషాపురంలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ కు ఎమ్మెల్యే పులివర్తి నాని ఘన స్వాగతం పలికారు.సిక్కోలు -కల్లూరు ఘాట్ రోడ్డు నుండి శేషాపురం వరకు గుంతల రహిత రహదారుల పనులకు భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 6 కిలో మీటర్లకు గాను 4.50 లక్షల రూపాయలతో మరమ్మతులను చేపట్టనున్నట్లు తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలో మొదట ఫేస్ లో 11 గుంతల రహిత రహదారి పనులకు 87.63 కీలో మీటర్లుకు 89.40 లక్షల రూపాయలతో మరమ్మత్తులు చేపట్టనున్నట్లు వారు వివరించారు. చంద్రగిరి నియోజకవర్గంలో రోడ్ మరమ్మతులకు నిధులు సరిపోకపోవడంతో పనులు పూర్తి చేయటానికి ఆలస్యమవుతున్నదని, తొందరగా పనులు పూర్తి చేసేందుకు నిధులను విడుదల చేయాలని ఎమ్మెల్యే నాని కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చారు.

ముఖ్యంగా పాకాల మండలంలో ఏనుగుల బెడద ఎక్కువగా ఉందని కలెక్టర్ కి తెలిపారు. పలమనేరు అటవి ప్రాంతం నుంచి ఏనుగులు వలస రావడంతో అటవీ ప్రాంతం సమీపంలోని గ్రామాల పంట పొలాలను ధ్వంసం చేస్తున్నాయని, వాటి వలన తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఎంయల్ఏ చెప్పారు. నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందేలా చూడాలని కలెక్టర్ ను ఎమ్మెల్యే కోరారు. మారుమూల గ్రామమైన శేషాపురంలో సెల్ టవర్ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు.

జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ ఏనుగుల బీభత్సంలో నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందేలా చూస్తామని, సెల్ టవర్ సంబంధించిన ప్రతినిధులతో మాట్లాడి సెల్ టవర్లు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే కు కలెక్టర్ హామీ ఇచ్చారు. దామలచెరువు - కొమ్మిరెడ్డిగారిపల్లి వరకు రోడ్డు పనులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంభందించిన అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేసారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల కన్నా చంద్రగిరి నియోజకవర్గానికి నిధులు ఎక్కువగా మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అధికారులతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లగిస్తే చర్యలు సిఐ శోభన్ బాబు



వినుకొండ పట్టణంలో ట్రాఫిక్ పై అవగాహన కల్పించిన పోలీసులు

వినుకొండ నవంబర్ 02 అక్షరం న్యూస్ వినుకొండ పట్టణంలో ట్రాఫిక్ పై శనివారం సాయంత్రం పట్టణ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వినుకొండ పట్టణ సిఐ యు శోభన్ బాబు తన సిబ్బంది తో పట్టణ ప్రధాన రహదారులలో వాహన దారులకు ట్రాఫిక్ పై అవగాహన కల్పించారు. వినుకొండ పోలీస్ స్టేషన్ ఎస్ఐ లు సత్యనారాయణ గారు, స్వర్ణలత పట్టణంలో ట్రాఫిక్ రెగ్యులేషన్ చేస్తూ, ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వారి పైన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొనబడునని స్తూపం సెంటర్, బస్టాండ్ సెంటర్, మోతో మసీద్ సెంటర్, ముండ్లమూరు బస్టాండ్ సెంటర్లలో అవగాహన కలిగిస్తూ, ట్రాఫిక్కు ఆటంకం కలిగించిన వారిపై తగిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## విద్యార్థుల ఆకలి కేకలు ప్రభుత్వానికి పట్టవా:-ఎస్ఎఫ్ఐ

**ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలనీ ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా**

**పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయాలి**




నార్పల, నవంబర్2:అక్షరం న్యూస్ నార్పల తహసిల్దార్ కార్యాలయం వద్ద శనివారం ఎస్ఎఫ్ఐ నాయకులు ధర్నా నిర్వహించారు.

జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజనం ప్రారంభించాలని పెండింగ్లో ఉన్న వసతి దీవెన, విద్య దీవెన విడుదల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పిడి పోస్టులు అదనంగా పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సిద్దార్థ్, జిల్లా ఉపాధ్యక్షులు తరిమల గిరి, జిల్లా సహాయ కార్యదర్శి రాచేపల్లి సూర్యప్రకాష్,ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు సోము తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..డిగ్రీ, ఇంజనీరింగ్,బి-ఫార్మసీ వంటి ఉన్నత మైన విద్యలో పెండింగ్లో ఉన్నటువంటి రియంబర్స్మెంట్ దాదాపుగా 3480 కోట్లు రూపాయలు పెండింగ్ లో ఉందని, నూతన ప్రభుత్వం అధికారంలోకి రాకముందు యువగళం పాదయాత్రలో అధికారం వస్తే నెల రోజుల్లో రియంబర్స్మెంట్ విడుదల చేస్తామని చెప్పిన ప్రస్తుత విద్యాశాఖ మంత్రి వాటి గురించి మాట్లాడడం లేదని, ఇప్పటి 2024-2025 విద్య సంవత్సరం ప్రారంభమైనది 1,3,5 సెమిస్టర్ లకు పరీక్ష ఫీజులు కట్టాలని యూనివర్సిటీ నుంచి సర్కిల్ వచ్చిందని, ఇప్పటికి కొన్న ప్రైవేట్ కళాశాలలో యాజమాన్యం పెండింగ్లో ఉన్న మొత్తం డబ్బు చెల్లించాలని విద్యార్థులకు ఒత్తిడి గురిచేస్తుందని తెలిపారు. కానీ ప్రభుత్వం డబ్బులు జమ చేయడం లేదు డబ్బు కట్టాలని విద్యార్థులను, తల్లిదండ్రులను ఒత్తిడికి గురి చేస్తున్నారు. ఇప్పటికి అయినా ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ విడుదల చేయాలని మండల ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం పిలుపునివ్వడం జరిగింది. అదేవిధంగా నవంబర్ 6వ తేదీన చలో కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేశారు. అదేవిధంగా పేద మధ్యతరగతి కుటుంబాలకు సంబంధించిన విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్నారు. గత ప్రభుత్వం మధ్యాహ్న భోజనం రద్దు చేసిందని, నూతనంగా మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పున ప్రారంభిస్తామని ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రేపు జరగబోయేటువంటి క్యాబినెట్ సమావేశంలో జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభించాలన్న అంశంపై చర్చించాలని ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జయకృష్ణ, రహీం సాయి ,జాన్సన్ ,టోనీ, విగ్నేష్ హర్ష, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యశ్వంత్ స్కూల్ మరియు కాలేజ్ డైరెక్టర్, గౌరీ కృష్ణారెడ్డికి జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన సిబ్బంది..



ప్రకాశం నవంబర్ 2 :అక్షరం న్యూస్

యశ్వంత్ స్కూల్ మరియు కాలేజ్ డైరెక్టర్ శ్రీ గౌరీ కృష్ణారెడ్డికి రేపు అనగా ఆదివారం ఆయన పుట్టినరోజు సందర్భంగా ముందుగానే యశ్వంత్ స్కూల్ సిబ్బంది. మరియు కాలేజీ సిబ్బంది. ముందుగానే ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మరియు ప్రకాశం జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు మంచా సాయి గౌరీ కృష్ణారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ విద్యారంగంలోనూ వ్యాపార రంగంలోనూ అంచలంచెలుగా ఎదుగుతూ మరెన్నో పుట్టినరోజులు ఇలా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరారు.

## రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



జగిత్యాల అక్షరం న్యూస్

శనివారం రోజున జగిత్యాల జిల్లాలోని మల్యాల ఎక్స్ రోడ్ నుండి కాచారం గ్రామం వరకు చేపడుతున్న సిఆర్ఐఎఫ్ నిధులు రూ.25 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణం పనులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ లతో కలిసి నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు.ముందుగా కలెక్టర్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రికి పూల మొక్క ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి పట్టుకొమ్మలని దానిలో భాగంగా డబుల్ బెడ్ నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం మల్యాల మండలం ఎక్స్ రోడ్ వద్ద వేములవాడ నియోజకవర్గం మేడిపల్లి మండలానికి వెళ్లే డబుల్ రోడ్డు విస్తరణ పనులకు భూమి పూజ చేయడం జరిగిందనీ ఈ సందర్భంగా తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ప్రజా రవాణా సమస్యలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఆర్డిఓ మధుసూధన్, ఎమ్మార్వో, ఎంపిడిఓ సంబంధిత అధికారులు, మల్యాల మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యబద్ధంగా ఆలోచించే పార్టీ టీడీపీ

### ఆంధ్రప్రదేశ్ అవతరణ నవంబర్ 1వ తేదీ కాకపోవచ్చు : మంత్రి కొలుసు పార్థసారథి



విజయవాడ, నవంబర్ 2 (అక్షరం న్యూస్

ప్రజాస్వామ్యబద్ధంగా పాలన ఏలా అందించాలని ఆలోచించే గొప్ప పార్టీ టీడీపీ అని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం నవంబర్ 1వ తేదీన కాకపోవచ్చు అని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. తూర్పు నియోజకవర్గంలో ఇవాళ(శనివారం) సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మంత్రి పార్థసారథి, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ... ప్రజాస్వామ్యబద్ధంగా ఆలోచించే ఏకైక పార్టీ తెలుగుదేశం అని ఉద్ఘాటించారు. కుటుంబ సభ్యులకు కాకుండా వేరే సామాజిక వర్గానికి చెందిన వారిని టీడీపీ అధ్యక్ష పదవి కట్టబెట్టిన ఘనత చంద్రబాబుకే దక్కిందని మంత్రి కొలుసు పార్థసారథి కొనియాడారు. బలహీన వర్గాలకు తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి పెద్దపీట వేస్తుందని వివరించారు. ప్రజాస్వామ్యబద్ధంగా తెలుగుదేశం పార్టీ ఆలోచిస్తుంటే... వైసీపీ మాత్రం జీవితకాలం అధ్యక్షుడిని తానేనని విస్తృత స్థాయి సమావేశంలో పెట్టుకున్న వ్యక్తి జగన్ అని విమర్శించారు. చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి కోసం దూర దృష్టితో ఆలోచిస్తారని తెలిపారు. గతంలో ఎక్కడ చూసినా అసభ్యంగా మాట్లాడే వైసీపీ నేతలను చూసేవాళ్లమని.. నాలుగు నెలల నుంచి అటువంటివి ఏమీ లేవని చెప్పారు. ఏపీ అభివృద్ధి గురించి ఖూనీకోరులు కూడా మాట్లాడటం దెయ్యాల వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని మంత్రి కొలుసు పార్థసారథి విమర్శలు చేశారు. పొట్టి శ్రీరాములుకు వైసీపీ ప్రభుత్వం ఏ విధంగా గౌరవం ఇచ్చింది అనేది అందరికీ తెలుసునని విమర్శించారు. పొట్టి శ్రీరాములు జయంతి, వర్ధంతి కూడా ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం జూన్ 2వ తేదీన నిర్వహించాలా లేదా పొట్టి శ్రీరాములు వీరమరణం పొందిన అక్టోబర్ 1వ తేదీన జరపలా అన్న అంశంపై ఆలోచన చేస్తున్నామని అన్నారు. ప్రతి అంశాన్ని రాజకీయం చేయాలని వైసీపీ నాయకులు చూస్తున్నారని మంత్రి కొలుసు పార్థసారథి ధ్వజమెత్తారు. నెల్లూరులోని పొట్టి శ్రీరాములు నివాసాన్ని మ్యూజియంగా చేసే ప్రయత్నం కూడా చేస్తున్నామని తెలిపారు. అనంతరం ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ మాట్లాడుతూ... టీడీపీలో సభ్యత్వం తీసుకోవడం అంటే అదొక గర్వకారణంగా ఉంటుందని నారాయణ వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పార్టీని నమ్ముకుంటే బలుగు బలహీన వర్గాలకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని కొనకళ్ల నారాయణ పేర్కొన్నారు.

## మేరుగ నాగార్జునపై సీఐడీ విచారణ జరపాలి

### మాజీ మంత్రి నక్కా ఆనందబాబు

గుంటూరు, నవంబర్ 2అక్షరం న్యూస్

లైంగిక వేధింపులు, మోసం చేశారనే ఆరోపణలతో మాజీ మంత్రి మేరుగ నాగార్జునపై తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై వేమూరు ఎమ్మెల్యే, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు స్పందించారు. మాజీ మంత్రి మేరుగ నాగార్జునపై సీఐడీ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. విజయవాడ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు లోతైన విచారణ చేయాలన్నారు. ట్రైబల్ టీచర్‌ను మేరుగ నాగార్జున హత్య చేసినట్లు మహిళ చెప్పిందని.. ట్రైబల్ టీచర్ హత్యపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. లైంగిక వేధింపులతో పాటు మేరుగ నాగార్జున అవినీతి అక్రమాలపై విచారణ జరపాలని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు డిమాండ్ చేశారు. కాగా.. మాజీ మంత్రి నాగార్జునపై ఓ మహిళ లైంగిక వేధింపుల ఫిర్యాదు చేయడం సంచలనం సృష్టిస్తోంది. తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో విజయవాడకు చెందిన ఓ మహిళ ఫిర్యాదు చేశారు. “మాజీ మంత్రి నాగార్జున ఆయన నిర్వహించే శాఖ పరిధిలో పలు కాంట్రాక్టులు ఇప్పిస్తానని నా వద్ద రూ.90 లక్షలు తీసుకున్నారు. ఎన్నిసార్లు తిరిగినా పనులు ఇప్పించలేదు. కాంట్రాక్టు పనులు ఇప్పించమని అడగడానికి వెళ్లిన నాపై మాజీ మంత్రి నాగార్జున నాలుగుసార్లు అత్యాచారం చేశాడు” అంటూ బాధితారులు వాపోయింది.

## విజయనగరంలో ఎమ్మెల్సీ ఎన్నికల హడావుడి

విజయనగరం,నవంబర్ 2 అక్షరం న్యూస్ : విజయనగరం స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నికకు హడావుడి మొదలైంది. శనివారం నుంచి ఎన్నికలకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభమైంది. పట్టభద్రులైన ఓటర్ల నమోదు ప్రక్రియ ఆరంభమైంది. దీంతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉవ్విల్లూరుతున్న వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ఆశావహులైన అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నికకు శనివారం షెడ్యూల్ విడుదల అయింది.

# పారదర్శకంగా వడ్లు కొనుగోలు చేయాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష -మంథని లో విస్తృతంగా పర్యటించిన







**రామగిరి (పెద్దపల్లి జిల్లా) నవంబర్ 02 అక్షరం న్యూస్:**
పారదర్శకంగా వడ్లు కొనుగోలు చేయాలని పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు సూచించారు. శనివారం మంథని పట్టణంలోని శ్రీరామ్ నగర్ 4 వ వార్డు లో ఇంటింటి సర్వే సన్నద్ధత, వ్యవసాయం మార్కెట్ యార్డు, ఎం.సి.హెచ్ కేంద్రం, ప్రభుత్వ ఆసుపత్రి నీ కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఇంటింటి సర్వే కోసం హౌస్ లిస్టింగ్ పక్కాగా చేపట్టాలని, వేరే బృందాలు సర్వే చేయాల్సి వచ్చిన ఎటువంటి ఇబ్బందులు రాకుండా మ్యాపింగ్ ఉండాలని కలెక్టర్ సూచించారు. ఒక ఇంటిలో రెండు కుటుంబాలు ఉంటే వేర్వేరుగా వివరాలు సేకరించాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేర టార్పాలిన్లు, గన్ని సంచులు అందుబాటులో ఉంచుకోవాలని, వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ధాన్యం ఎక్కడ నష్టపోకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. మంథనిలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రం కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని, ఆయుష్మాన్ భారత్ కు సంబంధించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్ రోగులకు అందుతున్న సేవలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందుల స్టాక్ వివరాలను కలెక్టర్ పరిశీలించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా అవసరమైన మేర మందులను ఎప్పటికప్పుడు పంపాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలోని రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. జనరల్ వార్డ్, ఎక్స్ రే రూమ్ లను కలెక్టర్ పరిశీలించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. అనంతరం గోదావరిఖని జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ సందర్శించారు. ఆసుపత్రిలో చేపట్టిన రిన్నోవేషన్ పనుల పురోగతి తనిఖీ చేసి సకాలంలో పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, తహసిల్దార్ రాజయ్య ,మున్సిపల్ కమిషనర్ మనోహర్, రామగుండం తహసిల్దార్ కుమార స్వామి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అలర్ట్..

### ఈ నెల ఆరు నుంచి మధ్యాహ్నం 1 గంట వరకే క్లాసులు..!!



**మహబూబాబాద్ జిల్లా గంగారం నవంబర్ 2(అక్షరం న్యూస్)**
గంగారం మండలం లోని ఈ నెల 6 నుంచి తెలంగాణ ప్రభుత్వం కులగణన చేసేందుకు అన్ని ఏర్పాటు చేస్తుంది. ఇందుకోసం 80వేల మంది సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందిఇందులో అత్యధికంగా స్కూల్ ఎడ్యుకేషన్ పరిధిలోని ప్రైమరీ స్కూల్ టీచర్లు, హెడ్మాస్టర్‌లు ఎక్కువగా ఉన్నారు. దాదాపు 40వేల మంది ఎస్‌జీటీ పీఎస్‌హెచ్‌ఎం లను సర్వేలో ఉపయోగించుకోవాలని నిర్ణయించారు. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం ఉత్తర్వులు జారీచేశారు. ఈ నెల 6 నుంచి మూడు వారాల పాటు సర్వే నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సర్వేలో విద్యాశాఖ పరిధిలోని ప్రైమరీ స్కూల్ టీచర్లతో పాటు ఎంఆర్సీ సిబ్బంది, ఎయిడెడ్ నాన్ టీచింగ్ సిబ్బంది సేవలను వినిగియోచుకోనున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సర్వేలో అత్యధికంగా టీచర్లు పాల్గోంటుండటంతో.. ఈ మూడు వారాల పాటు ప్రాథమిక పాఠశాల్లో మధ్యాహ్నం 1 గంట వరకు మాత్రమే క్లాసులు నిర్వహిస్తారు. ఆ తర్వాత పాఠశాల సిబ్బంది ప్రభుత్వ సర్వేలో పాల్గొననున్నారు.

## నవంబర్ 3న మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 01 అక్షరం న్యూస్**
నవంబర్ 3న ఆదివారం పెద్దపల్లి పట్టణం బంధంపల్లి స్వరూప గార్డెన్లో ఉదయం 11 గంటలకు మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించ తలపెట్టినట్లు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ కాపు యువత రాష్ట్ర అద్యక్షులు బండి సంజీవ్ తెలిపారు పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ సమావేశానికి ఆత్మీయ సమ్మేళనానికి పెద్ద సంఖ్యలో మున్నూరు కాపులు పార్టీలకు అతీతంగా తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు ఈసందర్భంగా పోస్టర్లు ఆవిష్కరించారు సమావేశంలో కాపు సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు అనుమాల మహేష్ యువత రామగిరి మండలం అధ్యక్షులు చీటి సందీప్ సికింద్రాబాద్ నియోజకవర్గ మున్నూరు కాపు యువత అధ్యక్షులు బాలకృష్ణ, పూదరి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మలకు చిరు సహాయం....



**భద్రాద్రి కొత్తగూడెం,పినపాక,నవంబర్02(అక్షరంన్యూస్):**
పినపాక గ్రామానికి చెందిన సోంపల్లి సాయిబు (60) గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం దశదినకర్మలకు వారి స్వగృహానికి సింజెంట కంపెనీ సబ్ ఆర్గనైజర్ హాజరై మృతుడి కుమారుడు సొంపెల్లి విశ్వరూపం, వారి కుటుంబాన్ని పరామర్శించారు. ప్రముఖ సింజంట కంపెనీ ఆర్గనైజర్ దాట్ల శ్రీనివాసరాజు సబ్ ఆర్గనైజర్ అంకతిసిద్దయ్య చె కొంత ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ అధ్యక్షులు సోంపెల్లి తిరుపతి, గోపాలరావుపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు డొంకెన సాంబశివరావు,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు అంకతి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## 48 గంటల వ్యవధిలో ధాన్యం చెల్లింపులు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రైతుల వద్ద నుంచి ఎటువంటి కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు
### ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్




**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ -01 అక్షరం న్యూస్**
రైతులు వద్ద నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లోగా మద్దతు ధర చెల్లించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలు పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి, ధాన్యం కొనుగోలు కేంద్రాలు జిల్లాలో పూర్తి స్థాయిలో ప్రారంభించాలని అన్నారు. సోమవారం నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని సంబంధిత రైస్ మిల్లులకు కేటాయించాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులకు ప్రతిరోజు వాతావరణ శాఖ సూచనలు అందజేయాలని, అకాల వర్షం వల్ల పంట ఎక్కడ నష్టం కలగకుండా చూడాలని అన్నారు. రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఓ.పి.ఎం.ఎస్ లో నమోదు చేయాలని, రైతులకు ప్రభుత్వ లక్ష్యం ప్రకారం 48 గంటలలోగా దాన్యం డబ్బులు అందేలా చూడాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. రైస్ మిల్లుల వద్ద ఎక్కడ దాన్యం కోతలు ఉండడానికి వీలులేదని, దానం నాణ్యతను కొనుగోలు చేసే సమయంలోనే పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. నాణ్యత ప్రమాణాల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించాలని రైతులకు ఎక్కడ ఎటువంటి ఇబ్బంది కలగవద్దని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మద్దతు ధరకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, జిల్లా సహకార అధికారి శ్రీ మాల, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ సి వర్గీకరణ కు వ్యతిరేకంగా మాలలంతా ఉద్యమిద్దాం

### కాంగ్రెస్ బిజెపి కార్యాలయాల ముట్టడికి సిద్ధం కండి .....జాతీయ అధ్యక్షులు డా పసుల రాంమూర్తి



**జ్యోతి నగర్ నవంబర్ 2 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
మాలమహానాడు ముఖ్య నాయకుల సమావేశం మద్దెల శ్రీను నియోజకవర్గం కన్వీనర్ అధ్యక్షతన గోదావరి ఖని మాల సంఘం కార్యాలయంలో శనివారం జరిగింది. ఈ సమావేశానికిముఖ్య అతిధి గా జాతీయ అధ్యక్షులు డా పసుల రాం మూర్తి హాజరు అయి ఎస్ సి వర్గీకరణ కు వ్యతిరేకంగా మాలలు ఐకమత్యం తో ఉద్యమిస్తాం అని పిలుపు ఇచ్చారు. బీజేపీ కాంగ్రెస్ పార్టీ లకు తగిన గుణపాఠం చెపుతా మన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా ఇచ్చిన సుప్రీం కోర్టు తీర్పును పునరాలోచించాలి అని డిమాండ్ చేశారు. దేశం లో ఎవరు వర్గీకరణ విషయం ముందుకు తీసుక రావడం లేదు అన్నారు. కేవలం తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కమిటీల మీద కమిటీలు వేయయడం మాలల ఆత్మ గౌరవం దెబ్బతీయడానికేనని అన్నారు. త్వరలో బీజేపీ కాంగ్రెస్ రాష్ట్ర కార్యాలయంల ముట్టడి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు డా దేవి లక్ష్మి నర్సయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల శ్రీనివాసు రాష్ట్ర మహిళ కార్యదర్శి గంట బబిత మగ్గిడి దీపక్ కొండ కుమార్ ఎరుకల రాజ కిషోర్ కొల కనుకయ్య బందెల నర్సింగ్ నంది నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ గల విద్యార్థులను ఎల్లవేళలా ఆదుకుంటాం...

### డాక్టర్ కాపాముర‌ళీకృష్ణ






**ఖమ్మం/ వైరా నవంబర్ 2 (అక్షరంన్యూస్)**
వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బీటెక్ స్టూడెంట్ గద్దె ఉషారాణికి చావా హారిక గద్దె నీరజ సహకారంతో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సాయిబాబా మందిరం లో శనివారం ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపామురళీకృష్ణ చేతుల మీదుగా లాప్టాప్ ను అందించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రతిభ కలిగిన విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తుందని ఆర్థిక చేయూతనిస్తుందని తెలిపారు కష్టపడి ఇష్టంగా చదువుకుంటే ఎంతటి గమ్యాన్ని సాధించవచ్చునని లక్ష్యం ముందు అన్ని సమస్యలను అధిగమించవచ్చు అని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ విద్యాలయాల్లో చదివి అత్యుత్తమ మార్కుల సంపాదించిన ప్రతి విద్యార్థికి తమ క్లబ్ చేయూతనందిస్తుందని విద్యార్థులు చిన్నతనం నుండే మంచిగా చదువుకొని మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన సూచించారు. అంతేకాకుండా ప్రయోజకులైన తరువాత సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు సాయం చేసి ఆదుకున్నప్పుడే మానవ జన్మకు సార్థకత ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరూ సేవా మార్గంలో నడిచి సమాజంలో సేవలు అందించాలని సూచించారు. లయన్స్ క్లబ్ ద్వారా లాప్టాప్ అందించిన తన అత్తయ్య ప్రోత్సాహంతో మంచి పర్సంటేజ్ తో బీటెక్ పూర్తి చేస్తానని గద్దె ఉషారాణి తెలిపారు అనంతరం ఆర్ ఎల్ ఎల్ ఐ ద్వారా శిక్షణ పొంది సర్టిఫికెట్ అందుకున్న చింతోజు నాగేశ్వరరావును క్లబ్బు సభ్యులందరూ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిఎస్టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు, లయన్స్ క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, గద్దె నీరజ, మాదినేని దుర్గాప్రసాద్, కొల్లా రాంబాబు, కట్ల సురేష్ ఏపూరి రాజారావు, చెరుకూరు శ్రీనివాసరావు, పిచ్చిరెడ్డి సాయిబాబా మందిర్ చైర్మన్ పొడపాటి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## పుష్పాలంకరణ వేడుక కార్యక్రమంలో పాల్గొన్న తుంబూరు దయాకర్ రెడ్డి, మేకల మల్లిబాబు యాదవ్



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 2 (అక్షరంన్యూస్)

కామేపల్లి మండలం తాజా మాజీ ఎంపీపీ బానోతు సునీత - రాందాస్ ల కూతురు భవిత పుష్పాలంకరణ వేడుక లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇన్ ఛార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని చి. భవిత ను ఆశీర్వదించారు. బీసీల కుల గణన కార్యక్రమం, ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహించబడుతుందని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు నియోజకవర్గానికి 3500 చొప్పున మంజూరు అవుతున్నాయని, ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా వారు పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం భారీ అవినీతి అక్రమాలకు పాల్పడిందని, ధరణి కార్యక్రమం వల్ల గ్రామాల్లోని రైతులు చాలా ఇబ్బందులు పడ్డారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో శీలం పుల్లయ్య మేకపోతుల మహేష్,రాయల ఉపేందర్, అంబడిపూడి సత్యం బానోత్ సీతారాములు, ఎంపీటీసీ బి సునీత,ఇమామ్ సత్తి వీరబాబు,గోపి, చిలుముల రమేష్,గబ్రు నాయక్, రాజు, అంబడిపూడి వెంకటయ్య, నగేష్, వెంకట్ బిక్షం, తెల్లబోయిన రాము,వెంకటేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధత... నిజాయితీ కలిగిన కార్యకర్తను కోల్పోయాం..

### సుజాత మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు..

### తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి పొంగులేటి



ఖమ్మం/తల్లాడ నవంబర్ 2 (అక్షరంన్యూస్)

ఖమ్మం : నిబద్ధత... నిజాయితీ కలిగిన చురుకైన కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ కోల్పోయిందని సుజాత మృతి తమ పార్టీకి తీరని లోటని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని వైయస్సార్ నగర్ కాలనీకి చెందిన చింతల సుజాత శనివారం ఉదయం అదే ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందింది. మృతి విషయం తెలుసుకున్న మంత్రి పొంగులేటి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ప్రకటన విడుదల చేశారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో చురుగ్గా పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయంలో కీలకపాత్ర పోషించిందని గుర్తు చేశారు. ఆమె మృతి తనను కలచి వేసిందని పేర్కొన్నారు. సుజాత ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నట్లు పేర్కొన్నారు.మృతదేహాన్ని నివాళులు అర్పించిన దయాకర్ రెడ్డి....సుజాత మృతి విషయం తెలుసుకున్న మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆమె అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

## శ్రీ రేపాల నాగేశ్వర రావు ఉద్యోగ విరమణ ఆయనకు అభినందనలు తెలిపిన...

### ఎస్.బి. ఐ.టి., ఆర్జేసి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 2 (అక్షరంన్యూస్)

శ్రీ రేపాల నాగేశ్వర రావు ఉద్యోగ విరమణ సందర్భం గా ఆయనకు అభినందనలు తెలిపిన ఎస్.బి. ఐ.టి., ఆర్జేసి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ .ఈ కార్యక్రమం లో రెజొనెన్స్ శ్రీధర్ , కె. శేఖర్ , జి. కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు..

## వైరా మండల కేంద్రంలోఆలయాలకు కార్తీక శోభ..

ఖమ్మం/వైరా నవంబర్ 2 (అక్షరంన్యూస్)



కార్తీక మాసం సందర్భంగా వైరా మండల కేంద్రంలో శివాలయాలకు కార్తీక శోభ చేకూరింది. నెల అంతా భక్తులు ప్రతి సోమ వారం ఆలయాలను సందర్శిస్తారు. భక్తుల రాకకు అనుగుణంగా వైరా పాత శివాలయంలో శ్రీ హరి హర సుత అయ్యప్ప క్షేత్రం లో అనుగుణంగా ఆకాశ దీపం కార్తీక దీపోత్సవం తదితర ప్రత్యేక పూజల కు అభిషేకాలకు ఏర్పాట్లు చేశారు. తెల్లవారుజామున 5 గంటల నుండి పాత శివాలయంలో శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రంలో మహ న్యాస పూర్వక రుద్రాభిషేకములు ఆకాశ దీపారాధన నిర్వహించారు కార్తీక మాసం మొదటి రోజున దేవాలయాల్లో భక్తుల శివనామస్మరణతో ఆలయాలు మారుమోగాయి అనంతరం భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు శివాలయం ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ వేదమూర్తులు శ్రీ కేతముక్కల సురేష్ కుమార్ శాస్త్రి ఆధ్వర్యంలో భక్తుల గోత్రనామాలతో అభిషేకం నిర్వహించారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదములు అందించారు.

# స్వర్గీయ కీ.శే శ్రీ పల్లా జాన్ రాములు 86వ జయంతి

## సందర్భంగా పల్లా కిరణ్ ఆధ్వర్యంలో పెద్దలకు, మహిళలకు, చిన్నారులకు ఉచిత మెగా వైద్య శిబిరం...





ఖమ్మం/ తల్లాడ నవంబర్ 2 (అక్షరంన్యూస్)

పేదల పక్షపాతి, పీడిత ప్రజల నాయకులు స్వర్గీయ కీ.శే శ్రీ పల్లా జాన్ రాములు 86 వ జయంతి సందర్భంగా వారి కుమారుడు పల్లా కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో పెద్దలకు, మహిళలకు, చిన్నారులకు ఉచిత పరీక్షలు, మందులు ఉచితంగా ఇచ్చారు. ప్రతి సంవత్సరం పల్లా కిరణ్ కుమార్ వారి నాన్న జ్ఞాపకార్థం అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించారు. కరోనా సమయంలోనూ, వరదల సమయంలోనూ ప్రజలకు అండగా నిలిచి వారికి నిత్యావసర సరుకులు, త్రాగునీరు, మందులు మరియు బట్టలు పంపిణీ చేశారు. ప్రత్యేకంగా క్యాన్సర్, తలసేమియా రోగులకు ఉచిత క్యాంపులు, రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఉన్నత చదువులు చదువుకోవాలనుకునే పేద పిల్లలు ఫీజు కట్టలేని స్థితిలో ఉండగా పల్లా కిరణ్ కుమార్ వారికి ఆర్థిక సహాయం చేసి వారికి అండగా నిలబడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గులగట్టు ఎల్లయ్య, (రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్), సుఖభోగి కోటేశ్వర రావు, (రిటైర్డ్ లెక్చలర్), చిలకబత్తిని కనకయ్య, సి.హెచ్ రాజశేఖర్, రవి కిషోర్, తిరుమలరావు, పల్లా పవన్, దార శ్రావణ్ , పల్లా స్పందన ,అజయ్ తదితరులు పాల్గొన్నారు. కాక



# విజయవంతంగా జరిగిన మెడికల్ క్యాంపు...

## ప్రభుత్వ రంగంలో వైద్యం సేవలను పెంచాలి .. నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం/తల్లాడ నవంబర్ 2 (అక్షరంన్యూస్)






విద్య, వైద్యం రంగాలను పూర్తిగా ప్రభుత్వ పరం చేయాలని, ప్రధానంగా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా వున్న వైద్యులు, మరియు నర్సుల పోస్ట్ లను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో ప్రతి నెలా ఒక ప్రత్యేకమైన హెల్త్ డాక్టర్ తో ఉచితంగా వైద్య సేవలు అందిస్తామని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. శనివారం మంచికంటి భవన్ లో సిపిఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ, బోడేపూడి విజ్ఞాన కేంద్రం (బివికె ) ఆధ్వర్యంలో బిపి, షుగర్ మెడికల్ క్యాంపు విజయవంతం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన నున్నా నాగేశ్వరరావు మెడిసిన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా ఉచితంగా ఖమ్మం జిల్లాలో నడుస్తున్న ఏకైక మెడికల్ క్యాంపు ఇదే అని తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో ప్రతి మనిషి ఆరోగ్యంగా వుండాలంటే పౌష్టికాహారం అవసరం ఉందని, ఆరోగ్యకరమైన జీవితాలను ఇవ్వాలని బాధ్యత ప్రభుత్వానిదే అని తెలిపారు. క్యాన్సర్, హార్ట్ తదితర రోగాలు ఈమధ్య కాలంలో బాగా పెరిగాయి అని, వీటికి చికిత్స కోసం ప్రయివేటు ఆసుపత్రికి వెళితే ఆస్తులు అమ్ముకునే స్థితికి వచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలను రక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం న్యూరో ఫిజీషియన్ డాక్టర్ జడల రణధీర్ రోగులను పరీక్షించి రెండు వందల మంది పేషెంట్లకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కంటి పరిక్షలు, షుగర్, బిపి సేవలను ఉచితంగా నిర్వహించారు. అనంతరం బిపి షుగర్ కు నెలకు సరిపడా మందులు అందించారు. ప్రముఖ డాక్టర్ రాజేష్ చెవి, ముక్కు, గొంతు వైద్య సేవలు అందించారు.

ప్రముఖ డాక్టర్ సి.భారవి, డాక్టర్ రావిళ్ళ రంజిత్, డాక్టర్ కొల్లి అనుదీప్ ,డాక్టర్ పి సుబ్బారావు , డాక్టర్ జెట్ల రంగారావు పేషెంట్లను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, బివికె ట్రస్ట్ మేనేజర్ వై.శ్రీనివాసరావు, సిపిఎం పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, ఎం సుబ్బారావు, పి.ఝాన్సీ, అఫ్జల్, వాసిరెడ్డి వీరభద్రం , నర్రా రమేష్, పి వాసు, మల్లికార్జున్ రెడ్డి, గుమ్మడి బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

## పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్

పెద్దపల్లి టౌన్ నవంబర్ 02 అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ శనివారం రోజున పెద్దపల్లి పట్టణంలోని పలు వార్డుల్లో ఇన్యూమూరేటర్లు చేస్తున్న సర్వేను కమిషనర్ పరిశీలించారు ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్క ఎన్యుమేరటర్ ఒక్క కుటుంబం కూడ తప్పకుండ నమోదు చేయాలని నమోదు చేసిన ఇంటికి తప్పకుండా సర్వేకు సంబంధించిన స్టికర్లు అంటించాలని అన్నారు ప్రజల వద్దకు వచ్చే మా సిబ్బందికి ప్రజలు సహకరించాలని అలాగే చక్కటి కార్యక్రమానికి తోడ్పడుతున్న చైర్ పర్సన్ వైస్ చైర్ పర్సన్ కౌన్సిల్ సభ్యులకు మరియు ఈకార్యక్రమన్ని ప్రజల్లోకి తీసుకవెళ్తున్న ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు ఈకార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ షాహీధ సబీర్ ఖాన్ ఇన్యుమరేటర్స్ వార్డు సూపరువైజర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు



# ముసాయిదా ఓటరు జాబితా వెల్లడి

## నాగర్ కర్నూల్ జిల్లాలో 7,27,023 మంది ఓటర్లు, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ,

నాగర్ కర్నూల్ అక్టోబర్ 29 ( అక్షరం న్యూస్ )



స్పెషల్ సమ్మరీ రివిజన్-2025లో భాగంగా మంగళవారం ముసాయిదా ఓటర్ జాబితాను విడుదల చేయడం జరిగిందని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎస్ఎస్ఆర్ -2025 లో భాగంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియను నిర్వహించిన మీదట ముసాయిదా ఓటరు జాబితాను వెలువరించడం జరిగిందని తెలిపారు.మంగళవారం నుంచి జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల వారిగా ఓటర్ జాబితా ముసాయిదా అందుబాటులో ఉంచడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం 7,27,023 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. అందులో 3,63,276 మంది పురుష ఓటర్లు,3,63,733 మంది మహిళా ఓటర్లు, ఇతరు లు 14 మంది ఓటర్లుగా ఉన్నారని తెలిపారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో 2,37,390 మంది ఓటర్లు ఉండగా అందులో 1,18,037 మంది పురుష ఓటర్లు,1,19,348 మంది మహిళా ఓటర్లు, ఇతరులు 5 మంది ఓటర్లుగా ఉన్నారని తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గంలో 2,49,035 మంది ఓటర్లు ఉండగా అందులో 1,23,772 మంది పురుష ఓటర్లు,1,25,259 మంది మహిళా ఓటర్లు, ఇతరు లు నలుగురు ఓటర్లుగా ఉన్నారని తెలిపారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో 2,40,598 మంది ఓటర్లు ఉండగా అందులో 1,21,467 మంది పురుష ఓటర్లు,1,19,126 మంది మహిళా ఓటర్లు, ఇతరు లు 5 మంది ఓటర్లుగా ఉన్నారని కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. నవంబర్ 9వ, 10వ తేదీల్లో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

## సుడిగాలి పర్యటన చేసిన వ్యవసాయ ఉప సంచాలకులు శ్రీ నివాస్ రావు



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ నవంబర్ 2(అక్షరం న్యూస్)**

గంగారం మండలం లోని మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ ఉప సంచాలకులు శ్రీ నివాస్ రావు కోమట్లగూడెం గ్రామంలో ఎరువుల షాపు లను యాజమానుల సరుకు బుక్స్ బిల్లు బుక్స్ లనుతనిఖీలు చేయటం జరిగింది అదే విధంగా గ్రామ రైతులతో మాట్లాడారు ధాన్యం కొనుగోలు కేంద్రాలు తీసుకోవాల్సిన తగు సూచనలు వివరించటం జరిగింది ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాంబాబు ఎఇఓలు షాపు యజమానులు దుర్గం కృష్ణ ఇస్లావత్ శ్రీ నివాస్ ప్రతాపని సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు పంటలను న్యాయమైన కనీస మద్దతు ధరలు నిర్ణయించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలి...

## ఏఐపీకేఎస్ జిల్లా నాయకులు కేలోత్ లక్ష్మణ్ గుగులోత్ తేజ నాయక్ డిమాండ్..

**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 2 (అక్షరంన్యూస్)**

రైతు పండించిన పంటలన్నిటిని స్వామినాథన్ కమిషన్ సిఫార్సు ప్రకారం సిసిఐ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సమగ్ర ఖర్చుల ప్రతిపదిని కన్నా కనీస మద్దతు ధరలు నిర్ణయించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని వ్యవసాయ మార్కెట్లో దళారుల ఆక్రమ. దోపిడిని అరికట్టాలని తేమా పేరుతో పంట ధరలు తగ్గించరాదని ఆకాల వర్షాలకు తడిసిన పత్తి వరి మొక్కజొన్నలను ప్రభుత్వం ఎంఎస్పీ ధరకే కొనుగోలు చేసి రైతులు ఆదుకోవాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేలోత్ లక్ష్మణ్ ఖమ్మం డివిజన్ అధ్యక్షులు గుగులోతు తేజ నాయక్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర కమిటీ లో భాగంగా రైతు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కామేపల్లి మండల డిప్యూటీ తాసిల్దార్ కి మెమోరడం అందజేశారు.పంట ఉత్పత్తులు తడవకుండా టార్ఫిలియన్ ఉచితంగా సరఫరా చేయాలని రెండు లక్షల రుణమాఫీ చేయాలని రైతు భరోసా ఖరీఫ్ రబి. కలిపి 15వేల రూపాయలు రైతు ఖాతాలో వేయాలని దొడ్డు సన్న ధాన్యంతో పాటు అన్ని పంటలకు 500 బోనస్ చెల్లించాలని పసుపు మిర్చి చెరుకు ఎంఎస్పి ప్రకటించాలని 58 సంవత్సరాల నుండి రైతులకు వ్యవసాయ కార్మికులకు పెన్షన్ నెలకు పదివేల రూపాయలు ఇవ్వాలని అదేవిధంగా మండల కేంద్రంలో కూడా సిసిఐ సెంటర్లు ప్రారంభించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..ఈ



కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా నాయకులు వడ్డే వెంకటేశ్వర్లు బిక్కసాని భాస్కర్ మాస్ లైన్ సంయుక్త మండలాల కార్యదర్శులు గుమ్మడి సందీప్ ఎన్ వి రాకేష్ ప్రగతిశీల రైతు సంఘం మండల అధ్యక్షుడు అజ్మీర కిషన్ నాయకులు ధరావత్ సక్రు అజ్మీర సక్రాం పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేలకు విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల వినతి



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 02 అక్షరం న్యూస్**

ఏపీఎస్ఈబి సర్వీస్ రూల్స్ వర్తింపజేయాలని తెలంగాణ ఆర్టిజన్స్ కన్ వర్షన్ జెఎసి నాయకులు పెద్దపల్లి రామగుండం ఎమ్మెల్యేలు విజయరమణరావు మక్కాన్ సింగ్ లకు పెద్దపల్లిలో శనివారం వినతిపత్రాలు అందజేశారు గత 25 ఏళ్లుగా విద్యుత్ సంస్థలో పని చేస్తున్న ఆర్టిజన్స్ అనేక ఇబ్బందులు పడుతున్నామని పని భారం పెరిగి మానసిక ఒత్తిడికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు 7 ఏళ్ళ క్రితం తమ సర్వీస్ రెగ్యులర్ చేశారని మిగతా ఉద్యోగుల వలె అర్హతను బట్టి పదోన్నతులు కల్పించాలని ఎమ్మెల్యేలను కోరారు వినతిపత్రం అందించిన వారిలో ఆర్టిజన్స్ సంఘం నాయకులు క్రిష్ణారెడ్డి రాజు యెల్లయ్య కాంపెల్లి రఘు మారుపాక తిరుపతి తదితరులు ఉన్నారు

## ఒలింపియాడ్‌లో గాయత్రి విద్యార్థులకు ఇంటర్నేషనల్ ర్యాంకులు

**పెద్దపల్లి టౌన్ నవంబర్ 02 అక్షరం న్యూస్**

సమ్మర్-2024 లో ఇండియన్ స్కూల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్ బెంగుళూరు వారు నిర్వహించిన ఒలంపియడ్ ఎగ్జామ్ లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన 6వ తరగతి విద్యార్థులు పెద్ది సాయి తేజ 48 వ ఇంటర్నేషనల్ ర్యాంక్ చాట్ల శ్రీమాన్ 62 వ ఇంటర్నేషనల్ ర్యాంక్, మొహమ్మద్ రెహాన్ 62 వ ఇంటర్నేషనల్ ర్యాంక్ మరియు 8వ తరగతి విద్యార్థిని ఉట్నూర్ చక్రిక ఇంటర్నేషనల్ 83వ ర్యాంకులు సాధించినట్లు గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా విద్యాధికారిణి జి.మాధవి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఒలింపియాడ్ పరీక్షలను రాయడం వల్ల నేటి పోటీ పరీక్షల విధానం ప్రశ్నలు అడిగే పద్ధతి తదితర భవిష్యత్ కి ఉపయోగపడే ఎన్నో విషయాలు తెలుసుకునే అవకాశం ఉందన్నారు పోటీ పరీక్షలు రాసిన అనుభవం ఎక్కువగా లేకపోయినా ఒలింపియాడ్ ఎగ్జామ్ ని చాలా బాగా రాసి ఇంటర్నేషనల్ స్థాయి ర్యాంకులు సాధించడం అనేది గొప్ప విషయం అన్నారు ఈ తరహా పరీక్షలు రాసేలా విద్యార్థులను ప్రోత్సహిస్తున్న గాయత్రి విద్యా సంస్థల యాజమాన్యాన్ని మరియు మెడల్స్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించి వారికి సర్టిఫికెట్లు మరియు మెడల్స్ ప్రదానం చేశారు అనంతరం గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు భవిష్యత్ పోటీ పరీక్షల పట్ల ఉన్న భయాన్ని పోగొట్టి వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంచేలా ఒలింపియాడ్ పరీక్షలు రాసేలా విద్యార్థులను ప్రోత్సహిస్తూ.వారి పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండడం వల్లనే నేడు మా పాఠశాల పిల్లలు ఇంటర్నేషనల్ ర్యాంకులు సాధించడం జరిగిందన్నారు ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో సర్వ శిక్షా అభియాన్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ పి.ఎం షేక్ కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ ప్రిన్సిపాల్ విజయ్ రజియుద్దీన్ పాల్గొన్నారు



## పెద్దపల్లి జిల్లా బిజెపి సభ్యత్వ కార్యశాల కార్యక్రమం



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 02 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక నందన గార్డెన్లో జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా సభ్యత్వ కార్యశాల కార్యక్రమం నిర్వహించిడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ప్రదీప్ కుమారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ సెప్టెంబర్ 2వ తేది 2024 రోజున బిజెపి నూతన ప్రాథమిక సాధారణ సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 11 కోట్ల పైచిలుకు సభ్యత్వం నమోదు అయ్యిందని అదేవిధంగా పెద్దపల్లి జిల్లాలో 50000 పూర్తయిందని తెలిపారు అదేవిధంగా పెద్దపెల్లి జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గం పెద్దపల్లి మరియు రామగుండం మరియు మంథని మూడు నియోజకవర్గంలో నేటి వరకు 100 సభ్యత్వం పూర్తి అయిన బూతుల వివరాలు సేకరించి మిగతా బూతులలో 100 శాతం సభ్యత్వం పూర్తి చేయాలని చెప్పారు జిల్లాలోని 100 ప్రాథమిక సభ్యత్వం పూర్తి చేసిన పార్టీ కార్యకర్తలు వారి యొక్క క్రియాశీల సభ్యత్వం కోసం ఫామ్స్ నింపి జిల్లా ఆఫీసులో అందజేయాలని కోరడం జరిగింది అని జిల్లాలోని ప్రతి గ్రామాలలో సభ్యత్వం ప్రజలు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా తీసుకుంటున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రబారి అరముల్ల పోచం గొట్టేముక్కల సురేష్ రెడ్డి క్యాతం వెంకటరమణ కందుల సంధ్యారాణి సోమారపు లావణ్య కాసిపేట శివాజీ పోలసాని సంపత్ రావు మచ్చగిరి రాము మండల అధ్యక్షులు మండల ఇన్చార్జిలు హరహత పొందిన క్రియాశీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కుల గణన సర్వేతో సరికొత్త వెలుగు

**సమాజంలో సమానత్వం దిశగా సాటిలేని అడుగులు..**

**తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 6 నుంచి సామాజిక, ఆర్థిక, కుల గణన సర్వే జరుగుతుంది..**

**సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో సంపూర్ణ వివరాలు..**

**ఎన్యుమరేటర్లు గా ఉపాధ్యాయ సేవలు.. సామాజిక సర్వేతో ఉదాత్తమైన లక్ష్యం సాకారం అవుతుంది..**

**పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ. చింతకుంట విజయరమణ రావు**



**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 2 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్ . కే గార్డెన్స్ లో పెద్దపల్లి డిసిసి అధ్యక్షులు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ రాజ్ ఠాకూర్ గారితో కలిసి కుల గణన సమగ్ర కుటుంబ సర్వే పై పెద్దపల్లి జిల్లా స్థాయి విస్తృత మరియు రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై సమగ్ర కుల గణన ద్వారా ఇంటింటి సర్వే అవశ్యకతను అలాగే ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీల విధంగా కుల గణన చేసి ఎన్రోల్మెంట్ అధికారులతో ప్రతి ఇంటికి గడప కి వెళ్లి సమగ్ర సర్వే అంశాలను నాయకులకు, కార్యకర్తలకు వివరించిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణా రావు గారు..అనంతరం గౌరవ ఎమ్మెల్యేలు పలు కుల సంఘాల నాయకులు, మేధావులు కుల గణన పట్ల సలహాలను సూచనలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, ప్రాథమిక వ్యవసాయ మార్కెట్ల చైర్మన్లు ఈర్ల స్వరూపా, మినుపాల ప్రకాష్ రావు, పట్టణ కౌన్సిలర్లు, రామగుండం కార్పొరేటర్లు, మంథని నాయకులు, పలు కుల సంఘాల నాయకులు , సభ్యులు, మహిళా సోదరీమణులు, మరియు పెద్దపల్లి, రామగుండం, మంథని, ధర్మపురి నియోజకవర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కేశ్వాపురంలో అమరవీరుల సభ ..



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 2 ( అక్షరంన్యూస్)**

తల్లాడ మండలం కేశపురం గ్రామంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో అమరవీరుల చిత్రపటాలకు పూలతో నివాళులర్పించి జోహార్లు తెలియజేశారు. భూమికోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం తమ అమూల్యమైన ప్రాణాలు అర్పించిన నక్సల్ బరి గోదావరి లోయ శ్రీకాకుళ రైతాంగ పోరాటంలో సోషలిస్టు రాజ్యం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన చంద్ర పుల్లారెడ్డి పైలా వాసుదేవరావు రామ నరసయ్య కొల్లా వెంకయ్య దేవులపల్లి వెంకటేశ్వరరావు చింతా లక్ష్మి సుసేన నిర్మల జంపాల ప్రసాద్ శ్రీపాద శ్రీహరి ధర్మన్న బాటన్న దొరన్న ఎల్లన్న లింగన్న రాయల సుభాష్ చంద్రబోస్ డివి కృష్ణన్న రాయల చంద్రశేఖర్ ఎందరో మహానుభావులు భూస్వామ్య. పెట్టుబడుదారికి వ్యతిరేకంగా కార్మిక కర్షక రాజ్యం కోసం తమ నిండు ప్రాణాలను వదిలినారు వారి ఆశయ సాధన కోసం మనమంతా కంకణ బద్దలై పనిచేయాలని అదే అమరులకు ఇచ్చే నిజమైన నివాళి, ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు ఎస్కే లాల్మియా నతనేలు కుమారి వెంకటమ్మ అనిల్ నవీన్ సాకేత్ తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), నవంబరు 02:**

తండ్రి ఆటో కొనివ్వలేదని తనయుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకు న్న సంఘటన మండలంలోని శ్రీమన్నారయణపురం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన తిప్పారపు శ్రీనివాస్-ప్రేమలత దంపతుల రెండవ కుమారుడు తిప్పారపు రాము (29) శనివారం తెల్లవారుజామున ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడగా, చికిత్స నిమిత్తం జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడ తో వరంగల్ ఎంజీఎకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. స్వగ్రామంలోనే కూలీ పనులు చేసుకుంటూ జీవనో పాధి పొందుతున్న తిప్పారపు రాము తనకు ఆటో కొనిస్తే ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటానని తన తండ్రి శ్రీనివాస్‌ను పలుమార్లు కోరినట్లు, అందుకు తన తండ్రి నిరాకరించడంతో తీవ్ర మనస్థాపానికి గురైన రాము పురుగులు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు, మృతిని భార్య కవితకు ఎనిమిది నెలల చిన్నారి బాబు ఉన్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# మన ఊరు - మన బాధ్యత కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టిన బీపీ నాయక్...

## అందరం కలిస్తే సరిపోదా శనివారం అంటూ గ్రామ పరిశుభ్రతకు శనివారంలో కొంత భాగాన్ని కేటాయించాలని కోరారు. గ్రామాలకు పూర్వ వైభవం తీసుకురావడమే ధ్యేయం...





**ఖమ్మం/వైరా నవంబర్ 2 (అక్షరంన్యూస్)**

బోనకల్: పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుతూ గ్రామాలకు పూర్వ వైభవం తీసుకురావాలనే దృఢ సంకల్పంతో మన ఊరు మన బాధ్యత అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది ఒక బృహత్కర కార్యక్రమమని ప్రతి శనివారం మన గ్రామాన్ని మనం పరిశుభ్రంగా ఉంచుకోవడానికి ప్రతి ఒక్కరు నడుంబిగించాలని, ఈ కార్యక్రమంలో భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చిన మేరకు స్థానిక యువకులు, మహిళలు, గ్రామ పెద్దలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి మన ఊరు మన బాధ్యత ఆరంభ కార్యక్రమంలో పాల్గొన్నారని, ఇది చాలా ఆనందకర విషయమని అన్నారు. ఇందులో పాల్గొన్నవారు ఒక్కొక్కరు మరో ముగ్గురికి ఈ కార్యక్రమం గురించి తెలియజేసి భాగస్వాములు అయ్యేలా ఛాలెంజ్ చేస్తారని, అవతలివాళ్లు ఆ ఛాలెంజ్ని స్వీకరించి మన ఊరు మన బాధ్యత కార్యక్రమంలో పాలుపంచుకుంటారని తెలియజేశారు. సేవాలాల్ జండా గద్దె నుండి ప్రారంభమైన ఈ కార్యక్రమం పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు జోడిస్తూ బోనకల్ సెంటర్ వరకు కొనసాగి పేరుకుపోయిన చెత్తను, ముళ్ళ కంపలను, దీపావళి పండుగ తర్వాత ఏర్పడిన చెత్తాచెదారాన్ని పరిశుభ్రం చేయడం జరిగింది. రాబోయే రోజుల్లో గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం కోసం మరింత పకడ్బందీగా ప్రతిష్టాత్మకంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జై సేవాలాల్ యూత్ సభ్యులు, మహిళలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





# ధాన్యం రవాణాకు ఇబ్బందులు లేకుండా చర్యలు

### ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ధాన్యం రవాణా పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ -02 అక్షరం న్యూస్బీ**

జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం రవాణాకు ఎక్కడ ఇబ్బందులు లేకుండా అవసరమైన వాహనాలు సమకూర్చాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం రవాణా పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి, జిల్లాలో ధాన్యం రవాణా కోసం అవసరమైన మేర వాహనాలను సమకూర్చాలని కలెక్టర్ సంబంధిత ఏజెన్సీలను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో ఎక్కడ వాహనాలు లేకపోవడం వంటి ఇబ్బందులు రావడానికి వీలులేదని, టెండర్ లో సూచించిన నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం రవాణా సంబంధించి వాహనాలు అందుబాటులో లేవని తన దృష్టికి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని, వాహనాల సరఫరాకు ఇబ్బందులు ఉంటే ఇప్పుడే టెండర్లు రద్దు చేసుకోవాలని, టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు అవసరమైన వాహనాలు ఎప్పటికప్పుడు సరఫరా చేస్తూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం రవాణా జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి శ్రీ మాల, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 4 నుంచి టాస్క్ సెంటర్‌లో మొదటి బ్యాచ్

### డిగ్రీ/బీటెక్ ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులు టాస్క్ ట్రైనింగ్ నీ సద్వినియోగం చేసుకోవాలి

**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ - 02 అక్షరం న్యూస్**



జిల్లాలో ఏర్పాటు చేసిన టాస్క్ కేంద్రంలో మొదటి బ్యాచ్ శిక్షణ తరగతులు నవంబర్ 4 తారీఖు నుంచి ప్రారంభమవుతాయని, ఆసక్తిగల యువతీ యువకులు టాస్క్ రీజనల్ సెంటర్ లో క్లాసులకు హాజరు కావాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి గారు ఒక ప్రకటనలో తెలిపారు. టాస్క్ అనేది పరిశ్రమకు నాణ్యమైన మానవ వనరులు, సేవలను అందించే లక్ష్యంతో పరిశ్రమలకు %ఆ% అకాడెమియా మధ్య సమన్వయాన్ని తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన లాభాపేక్ష లేని సంస్థ టాస్క్.పెద్దపల్లి రీజినల్ సెంటర్ లో నవంబర్ 4 నుండి మొదటి బ్యాచ్ డిగ్రీ / బిటెక్ ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం పేరు నమోదు చేసుకొని, తరగతులకు హాజరు కావాలని టాస్క్ రీజినల్ హెడ్ సవీన్ రెడ్డి గారు తెలిపారు.టాస్క్ ద్వారా కనీసం 10 రోజులు సాఫ్ట్ స్కిల్స్ , ఇంటర్వ్యూ స్కిల్స్, ఐటీ స్కిల్స్ పై శిక్షణ పూర్తి అయిన తరువాత ఉద్యోగ అవకాశాన్ని కల్పించడం జరుగుతుంది అని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు సంప్రదించండితెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్ - టాస్క్ పెద్దపల్లి (పాత-భవనం)7075522671

# బాబోయ్... ఏమిటీ మోత..!

కాలుష్యం అన్నమాట వినగానే దట్టంగా కమ్ముకున్న నల్లని పొగా, రసాయనాల వాసనలూ గుర్తొస్తాయి. కానీ చాపకింద నీరులా మరో కాలుష్యమూ వ్యాపిస్తోంది. మనకు తెలియకుండానే మన ఆరోగ్యాలను కబళిస్తోంది.అవును... వాయుకాలుష్యం లాగే శబ్దకాలుష్యమూ ప్రాణాంతకమే! ఇది ఏకంగా గుండెకే గురిపెడుతుంది మరి!శబ్దం లేనిదే మనిషి లేడు.అమ్మ కడుపులో పడింది మొదలు ఆఖరిశ్వాస వరకూ గుండె లబ్‌డబ్‌లు మనిషిని అంటిపెట్టుకుని ఉండే చప్పుడు.మాట్లాడితే... అది ఏ భాష అయినా, అర్థం కావాలంటే ఉచ్చారణ బాగుండాలి.ఏ పదాన్ని ఎక్కడ ఒత్తి పలకాలో, ఎక్కడ తేల్చాలో తెలియాలి.పాట పాడితే శ్రుతీ లయా ఉండాలి. సహవాయిద్యాల తోడుండాలి.శుభకార్యానికి బాజా భజంత్రీలు కావాలి. పండుగలూ వేడుకలూ వస్తే బాణసంచా కాల్చాలి. డప్పు మోగించాలి.అసలు శబ్దం లేనిదెక్కడ..! మనిషి ఎక్కడ ఉంటే అక్కడ ఏదో ఒక శబ్దం ఉంటుంది.కానీ... అన్ని శబ్దాలూ మనకు నచ్చుతాయా?నచ్చకపోవడమే కాదు, ప్రాణాంతకంగా మారుతున్న శబ్దాలూ ఎన్నో ఉన్నాయి. కొన్నేళ్ల క్రితం అమెరికాలో ఒక సర్వే చేశారు. మీ చుట్టుపక్కల మీకు నచ్చని విషయం ఏమిటీ అని అడిగితే 'ఇరుగూపొరుగూ కుటుంబాలు చేసే శబ్దం' అని చెప్పారట ఎక్కువమంది. సామాజికంగా అక్కడ ఎన్నో నియమాలుంటాయి. క్రమశిక్షణను అతిక్రమిస్తే జరిమానాలూ ఉంటాయి. అయినా అలా చెప్పారంటే- శబ్దం అంత ఇబ్బంది కలిగిస్తుంది మరి.చీటికీ మాటికీ తలనొప్పి వస్తోంటే కారణమేంటో అని పరీక్షలన్నీ చేయించుకుంటాం కానీ ఇంటెదురుగా ఆర్నెల్లుగా సాగుతున్న అపార్ట్‌మెంట్ నిర్మాణం తాలూకు చప్పుళ్లే దానికి కారణమని ఊహించం.కడుపులో గడబిడగా ఉంటే- పడనివి ఏమీ తినలేదే అని జుట్టు పీక్కుంటాం కానీ టపాకాయల మోత కడుపులో సృష్టిస్తున్న అలజడి అదని గుర్తించలేం.పాతికేళ్ల కుర్రాడి గుండె హఠాత్తుగా ఆగిపోతే- మాయదారి రోగాలని నిట్టూరుస్తాం కానీ పెళ్లి వేడుకకని పెట్టిన డీజే మోత ఆ గుండెని గట్టిగా తాకిందని అస్సలు అనుకోం.వాయుకాలుష్యమైతే శ్వాస సమస్యలు వస్తాయి కాబట్టి వెంటనే తెలుస్తుంది. నీటి కాలుష్యమైతే అప్పటికప్పుడు జీర్ణవ్యవస్థమీద ప్రభావం పడుతుంది కాబట్టి గబుక్కున ఆస్పత్రికి వెళ్తాం. కానీ శబ్దకాలుష్యం అలా కాదు. దాని ప్రభావాన్ని ప్రత్యక్షంగా చూపలేం కాబట్టి అది నిర్లక్ష్యానికి గురవుతోంది. సైలెంట్ కిల్లర్‌లా వ్యాపిస్తోంది.శబ్దాన్ని డెసిబెల్స్‌లో కొలుస్తారు. మన చుట్టూ ఉండే వాతావరణంలో రకరకాల శబ్దాలుంటాయి. అవి 20 డెసిబెల్స్ దాటనంతవరకూ మనిషి చెవికి ఆహ్లాదం కలిగిస్తాయి. పక్షుల కిలకిలారావాలూ వానజల్లులూ ఆకుల గలగలల్లాంటివి ఆ కోవలోకి వస్తాయి. మామూలు సంభాషణ 30- 50 మధ్య ఉండవచ్చు. అదే గట్టిగా ఓ ఉరుము ఉరిమితే 120 డెసిబెల్స్‌లో విన్పిస్తుంది. ఇవి ప్రకృతిసిద్ధమైన శబ్దాలు.



# మజ్జిగ అన్నం తింటే ఇన్ని సమస్యలు దూరమవుతాయా..



పెరుగు అన్నం అంటే చాలా మందికి ఇష్టం. ఎంతో ఇష్టంగా తింటూ ఉంటారు. చిన్న పిల్లలే కాదు.. పెద్ద వాళ్లు కూడా చాలా ఇష్టంగా పెరుగు అన్నం తింటూ ఉంటారు.పెరుగు అన్నం తినడం వల్ల ఆరోగ్యానికి చాలా మంచిది. శరీరానికి కావాల్సిన పోషకాలు లభిస్తాయి. అయితే పెరుగు అన్నం కంటే మజ్జిగ అన్నం తినడమే ఆరోగ్యానికి మరింత మంచిదట. మజ్జిగ శరీరాన్ని చల్లబరుస్తుంది. డీహైడ్రేట్ కాకుండా చేస్తుంది. కండరాలు ఆరోగ్యంగా, బలంగా, దృఢంగా ఉండేందుకు మజ్జిగ చాలా మంచిది. ఇందులో క్యాల్షియం కూడా మెండుగా లభిస్తుంది. దీని వలన దంతాలు, ఎముకలు బలంగా ఉంటాయి. మజ్జిగ అన్నంలో విటమిన్ బి12, ల్యాక్టిక్ యాసిడ్ లభిస్తాయి. ఇవి పొట్ట సమస్యలు రాకుండా చేస్తాయి. ఇతర లాభాలు కూడా చాలా ఉన్నాయి. మరి పెరుగు అన్నం తినడం వల్ల ఎలాంటి లాభాలు ఉన్నాయో ఇప్పుడు చూద్దాం.చర్మ ఆరోగ్యానికి మంచిది:మజ్జిగ అన్నం తినడం వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో లాక్టిక్ యాసిడ్ ఉంటుంది. ఇది చర్మ కణాలను పునరుత్పత్తి చేసేందుకు సహాయ పడుతుంది. దీని కారణంగా చర్మం కాంతివంతంగా ఉంటుంది. ముడతలు తగ్గి.. యవ్వనంగా ఉంటారు. మజ్జిగ తాగితే చర్మం మృదువుగా మారుతుంది. మజ్జిగ అన్నంత తింటే ముఖం మెరుస్తూ ఉంటుంది.ఎముకలు బలంగా:మజ్జిగ అన్నం తినడం వల్ల ఎముకలు గట్టి పడతాయి. ఎముకలు బలహీనంగా ఉండి బాధ పడుతున్నవారు మజ్జిగ అన్నం తింటే చాలా మంచిది. ముఖ్యంగా చిన్న పిల్లలకు ప్రతి రోజూ మజ్జిగ అన్నం పెట్టడం వల్ల వారు ఎదుగుదల సవ్యంగా ఉంటుంది. ఎముకలు బలంగా మారతాయి. దంతాలు కూడా దృఢంగా ఉంటాయి.కండరాలు ఆరోగ్యం:పిల్లలు, పెద్దలు ప్రతి రోజూ మజ్జిగ అన్నం తింటే కండరాలు కూడా బలంగా మారతాయి. కండరాలు బలంగా ఉంటే.. ఎలాంటి నొప్పులు రాకుండా ఉంటాయి.గుండె ఆరోగ్యం:మజ్జిగ అన్నం తినడం వల్ల గుండె కూడా ఆరోగ్యంగా పని చేస్తుంది. మజ్జిగలో ఉండే పొటాషియం.. రక్త పోటును నియంత్రించి, గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. తల నొప్పి కూడా తగ్గుతుంది.శరీరానికి చల్లదనం ఇస్తుంది:మజ్జిగ అన్నం తినడం వల్ల శరీరానికి చల్లదనం కలుగుతుంది. ముఖ్యంగా ఎండలు ఎక్కువగా ఉన్నప్పుడు మజ్జిగ అన్నం తినడం చాలా మంచిది. ఇది బాడీ కూల్ చేయడంతో పాటు బాడీ డీహైడ్రేషన్‌కి గురి కాకుండా చేస్తుంది. పొట్ట ఆరోగ్యం:మజ్జిగ అన్నం తినడం వల్ల జీర్ణ క్రియ అనేది బాగా మెరుగు పడుతుంది. ఇందులో లాక్టిక్ యాసిడ్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణ క్రియను మెరుగు పరిచేందుకు కీలక పాత్ర పోషిస్తుంది. అలాగే పేగుల ఆరోగ్యాన్ని కూడా పెంచుతుంది. ఆహారం త్వరగా జీర్ణమయ్యేలా చేసి.. మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది.

# బాలింతల ఎముకలకి అంత బలం... ఎలా?

శాస్త్రవేత్తలకి ఇప్పటిదాకా ఇదో మిస్టరీ. కాన్పయ్యాక స్త్రీల ఎముకల్లోని క్యాల్షియమే పోషకాలు నిండిన తల్లిపాలగా మారుతుంది. మరి క్యాల్షియం అంతగా వినియోగమవుతున్నప్పుడు ఎముకలు గుల్ల బారాలి కదా...అలా జరగదు. అంతేకాదు, పాలిచ్చే తల్లుల్లో- మనుషుల్లో ఎముకల గట్టిదనానికి తోడ్పడే ఈస్ట్రోజన్ హార్మోన్ స్రావం కూడా తగ్గుతుంది. ఈ రెండు కారణాలవల్ల ఎముకలు బలహీనం కావాలి... కానీ వాటి సాంద్రత ఏదో కొంత తగ్గడం తప్ప తల్లులకి మరే సమస్యా ఉండదు.తగ్గిన సాంద్రత కూడా పాలివ్వడం ఆపేసిన ఆరేడు నెలల్లో సర్దుకుంటుంది. ఇదెలా సాధ్యమవుతోందన్న దానిపైన శాస్త్రవేత్తలు ఎప్పటి నుంచో పరిశోధనలు చేస్తూ వస్తున్నారు. తాజాగా యూనివర్సిటీ ఆఫ్ క్యాలిఫోర్నియాకి చెందిన పరిశోధకులు ఛేదించారు. బాలింతల్లో 'ఈస్ట్రోజన్ హార్మోను ఇక విడుదలకాదు!' అన్న విషయం మెదడుకి చేరగానే అది మరో ప్రత్యేక హార్మోన్‌ని విడుదల చేస్తోందట.దానికి 'సీసీఎన్3' అని పేరుపెట్టారు శాస్త్రవేత్తలు. దాంతో ఇప్పుడు- ఎముకల్ని గుల్లబార్చే ఆస్టియోపొరోసిస్ వంటి తీవ్ర వ్యాధులకి దీన్ని చికిత్సగా ఉపయోగించబోతున్నారట. ఈ హార్మోన్‌ను వేరుచేసి ఎముకలు విరిగిన ఎలుకలపైన ప్రయోగిస్తే... 240 శాతం సత్ఫలితాల నిచ్చిందట.



# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రివర్యులు తుమ్మల..

**విలేకరుల సమావేశంలో అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ.....**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం/ నవంబర్ 2/ అక్షరం న్యూస్:-

తెలంగాణ రాష్ట్ర వ్యాప్త పామాయిల్ రైతులను ప్రపంచ స్థాయిలోనే గుర్తింపు తీసుకొస్తానన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు అన్నట్లుగానే నేడు రాష్ట్ర పామాయిల్ రైతు తల ఎత్తుకొని జీవించే విధంగా కృషి చేశారని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ శనివారం అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా పామాయిల్ రైతులందరూ దమ్మపేట మండల పరిధిలోని అప్పారావుపేట నందు సమావేశం అవడం చాలా శుభసూచకమని,రైతులతో పామాయిల్ కర్మాగార అధికారులు ఒకే వేదికపై చేర్చడం పట్ల అప్పారావుపేట పామెయిల్ ఫ్యాక్టరీ మేనేజర్ కళ్యాణ్ కు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ముందుగా తెలంగాణ రాష్ట్ర పామాయిల సంఘ అధ్యక్షులు ఆలపాటి ప్రసాద్ ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశంలోనే పామాయిల్ గెలకు ఇంతటి రేటు రావడానికి గల కారణం పామాయిల్ రైతులు మరియు పామాయిల్ఫ్యాక్టరీ అధికారులని ఆయన అన్నారు. అనంతరం దమ్మపేట మండల పామాయిల్ రైతు సంఘ అధ్యక్షులుదారా యుగంధర్ మాట్లాడుతూ పామాయిల్ గెల మద్దతు ధర రికార్డ్ స్థాయిలో పెరగడానికి స్థానిక రైతులు ఎంతో సహకరించారని, ఈ విధంగానే పక్వానికి వచ్చిన గెలలను ఫ్యాక్టరీకి తరలిస్తే మరింత మద్దతు ధర పెరిగే అవకాశం ఉందని ఆయన తెలియజేశారు. నియోజకవర్గం పామాయిల్ రైతులను ఉద్దేశించి అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ మేనేజర్ కళ్యాణ్ మాట్లాడుతూ ఈరోజు మన కర్మాగారంలో ఓ ఈ ఆర్ 19౹40% రావడానికి కారణం స్థానిక రైతులేనని ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాకుండా పామాయిల్ గెల మద్దతు ధర టన్నుకు 20,000 చేరుకోవడం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు పట్టుదలే కారణమని ఆయన సూచించిన విధానాలను రైతులందరూ తూచా తప్పకుండా పాటిస్తే రానున్న రోజులలో దేశంలోనే మొదటిసారిగా 20,000 దాటే అవకాశం ఉందని, ఇప్పటిలాగా ఎప్పుడు కూడా పామాయిల్ రైతులు ఫ్యాక్టరీ అధికారులకు చేదోడు వాదోడుగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గం పామాయిల్ రైతు సంఘం అధ్యక్షులు కోటగిరి సీతారామస్వామి, దమ్మపేట సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు, దమ్మపేట మండల రైతులు దారా మల్లికార్జునరావు, మన బుక్ లో కకిరాల రమేష్, గుత్తా రాజా, పసుమర్తి మురళి, మండల కాంగ్రెస్ నాయకులు మద్దిశెట్టి సత్య ప్రసాద్, మాజీ ఎంపీపీ స్వయంప్రసాద్,పగడాల రాంబాబు, చిన్న శెట్టి యుగంధర్, కేవీ సత్యనారాయణ తదితరపామాయిల్ రైతులు పాల్గొన్నారు.



## ఎంఐఎం పార్టీ ఆధ్వర్యం లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 2 / అక్షరం న్యూస్

అసదుద్దీన్ ఒవైసీ, కార్వాన్ సంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జ్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ ఆదేశాల మేరకు శనివారము ఇమ్రాన్ మొహియుద్దీన్ ఆధ్వర్యంలో జహీరాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శి ముహమ్మద్ రఫీ ఎమిమ్ ఆధ్వర్యంలో నలుగురికి రెండు లక్షల సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రఫీ పటేల్, మహ్మద్ రఫీ అమీన్ క్రిష్ణాపూర్ అధ్యక్షులు మహ్మద్ ఘోస్ లింగంపల్లి పాల్గొన్నారు.

## దమ్మపేట మండలంలో పామాయిల్ కర్మాగార నిర్మాణానికి కృషిచేసిన వారిని మరచిన పామాయిల్ రైతు సంఘం నాయకులు..

**బాహాటంగానే చర్చించుకుంటున్న కొందరు పామాయిల్ రైతులు..**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం/ నవంబర్ 2/ అక్షరం న్యూస్ :-

దమ్మపేట మండలానికి పామాయిల్ కర్మాగారం ఏర్పాటు చేయడానికి ఎంతగానో కృషి చేసిన మండల సీనియర్ రాజకీయ నాయకులు పామాయిల్ సాగు రైతు మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావును శనివారం అప్పారావుపేట పామాయిల్ కర్మాగారం నందు ఏర్పాటు చేసిన నియోజకవర్గ పామాయిల్ రైతు సమావేశంలో పైడిని వేదికపైకి ఆహ్వానించలేదని కొందరు మండల రైతులు బహటంగానే విమర్శిస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అత్యధిక పామాయిల్ సాగులో ముందుండే దమ్మపేట మండలం యొక్క పామాయిల్ రైతు అవసరాలను ముందుగానే కనిపెట్టి దమ్మపేట మండల ప్రాంతంలో పామాయిల్ కర్మంగారం కావాలని ఉద్దేశంతో మండల వ్యాప్త రైతుల కోరిక మేరకు అప్పటి ప్రభుత్వాలను తనదైన శైలిలో ఒప్పించి, కర్మాగార నిర్మాణానికి అనువైన ప్రదేశం ఎంచుకొని పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ విషయంలో కీలక పాత్ర పోషించిన పైడి వెంకటేశ్వరరావును వేదికపై ఆహ్వానించకుండా అగౌరపరిచారని ఆయన అభిమానులుఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అప్పటికే నియోజకవర్గంలో అశ్వరావుపేట లో నిర్మించిన పామాయిల్ కర్మాగారం ఉండగా మరల అతి సమీపంలో దమ్మపేట మండలానికి వేరొక కర్మాగారం ఎందుకని కొందరు నాయకులు మోకాలు అడ్డివేసిన పట్టుదలతో దమ్మపేట మండల పరిధిలోని అప్పారావుపేట లో గల అనువైన స్థలాన్ని ఎంచుకొని అధికారులను, మంత్రులను, ప్రజాప్రతినిధులను ఒప్పించి, కర్మాగారం తెప్పించి శభాష్ అనిపించుకున్న నాయకుడు పైడిని ఈ సందర్భంగా అవమానించడం నియోజకవర్గ పామాయిల్ రైతు సంఘం నాయకుల కల్మష బుద్ధి తేట తేలమవుతుందని, అంతేకాకుండా, రాష్ట్ర మంత్రులతో, ప్రజా ప్రతినిధులతో, అధికారులతో సత్సమందాలు కలిగినటువంటి పైడి పట్ల ఎంత విషం కక్కిన ఆయనకు అంత మేలు జరుగుతుందని ఆయన అభిమానులు ఈ సందర్భంగా చర్చించుకుంటున్నారు. తనను వేదిక పైకి పిలవలేదని కించత్ ఆలోచన కూడా లేకుండా పైడి వెంకటేశ్వరరావు తనదైన నిశ్శబ్ద శైలిలో కర్మాగార మేనేజర్ కళ్యాణను మర్యాదపూర్వకంగా శాలువాతో ఘనంగా సత్కరించడం ఈ కార్యక్రమంలో కొసమెరుపుగా నిలిచింది.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 02/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చొరవతో పని చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. శనివారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ 18వ వార్డు శిశు మందిర్ విద్యాపీఠం ముందు ధాత్రి కాలనీ, ఓం నగర్ కాలనీ రోడ్డుతో పాటు స్థానికంగా పలు కాలనీలకు యాక్సిస్ రోడ్డు ఎన్నో రోజుల నుంచి పెండింగ్లో ఉన్న రోడ్డు, స్థానిక కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్ గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. సీసీ రోడ్డు మంజూరు చేయించి శంకుస్థాపనకు వచ్చిన ఎమ్మెల్యేకు ధాత్రి కాలనీవాసులు, 18 వ వార్డులోని వివిధ కాలనీలు విల్లాస్ అపార్ట్మెంట్స్ వాసులు పెద్ద ఎత్తున హాజరై ఎమ్మెల్యేకు స్థానిక కార్పొరేటర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చాలా సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ.. ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పిస్తామని వివరించారు. మంచినీరు, రోడ్లు, వీధిదీపాలు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం పై ప్రత్యేక చొరవతో పని చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మేయర్ మాజీ మేయర్, కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, వివిధ కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీ కార్మికురాలు మృతి చెందడంతో రూ.10 వేల ఆర్థిక సాయం అందించిన కమిషనర్ శరత్ చంద్ర



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 02/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థలో పని చేస్తున్న మున్సిపల్ కార్మికులు మృతి చెందడంతో కార్మికురాలి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయాన్ని కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అందజేశారు. వివరాల ప్రకారం.. శానిటేషన్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికురాలు లింగాల లక్మమ్మ అనారోగ్యంతో మరణించారు. వారి అంత్యక్రియలకు ప్రభుత్వం ద్వారా తక్షణ సహాయార్థం వారి కుటుంబానికి కమీషనర్ బి.శరత్ చంద్ర రూ.10 వేలు అందించారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 02/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ నియోజకవర్గంను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. శనివారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7, 8, 12, 18 వ డివిజన్లలో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. అందులో భాగంగా సిసి రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కమ్యూనిటీ హాల్ నిర్మాణం రూ.17కోట్ల 36 లక్షల పనులకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించడమే ప్రధాన ఎజెండాగా పని చేస్తున్నట్లు తెలిపారు. మంచినీరు, రోడ్లు, వీధిదీపాలు, డ్రైనేజీ, పారిశుద్ధ్యంపై ప్రత్యేకంగా కృషి చేస్తున్నామన్నారు. అధికారులతో ఎప్పటికప్పుడు చర్చించి పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్, బీజేఎంసీ డీఈఈ, ఏఈఈ, ఎచ్ఎండీఏ ఈఈ, డీఈఈ, పలువురు నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



## బీజేఎంసీలో చెత్త సేకరణకు ప్రత్యేక చొరవ

**-కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర**



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 02/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ లో వంద శాతం చెత్త సేకరణకు చర్యలు చేపట్టడం జరుగుతుందని కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. శనివారం కార్పోరేషన్ పరిధిలోని 14 వ డివిజన్ లోని ఇంద్రారెడ్డి నగర్, 15 వ డివిజన్ లోని శాంతి నగర్, 16 వ డివిజన్ లోని భాగ్యరాజ్ నగర్ లో తడి పొడి చెత్త సేకరణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ శరత్ చంద్ర మాట్లాడుతూ.. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చెత్త సేకరణ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మేరకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ చంద్రశేఖర్, శానిటరీ జవాన్లు మల్లేష్, వెంకటేష్, సుభాష్ పాల్గొన్నారు.

## బీజేఎంసీలో ఏడవ డివిజన్‌లో సమస్యల పరిష్కారానికి చొరవ

**- కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్**



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 02/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ ఏడవ డివిజన్ పరిధిలో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ఎమ్మెల్యే సహకారంతో పనిచేస్తామని కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని పద్మ శ్రీ హిల్స్ లో రూ.7 కోట్ల నిధులతో నూతన సీసీ రోడ్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతులమీదుగా పనులను ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్‌లో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. మంచినీరు, రోడ్లు, వీధిదీపాలు, డ్రైనేజీ, పారిశుద్ధ్యంపై దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శరత్ చంద్ర, మేయర్ మద్దెల లతా ప్రేమ్ గౌడ్, మాజీ మేయర్ మహేందర్ గౌడ్, కార్పొరేటర్ సాగర్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు, కాలనీ ప్రెసిడెంట్స్, సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ విద్యా వ్యవస్థను.. గాడిన పెట్టేదెలా?



ఓదెల/పెద్దపల్లి నవంబర్ 02(అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలలో విద్యా వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టింది. ప్రాథమిక స్థాయి నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు అదే ఒరవడి కొనసాగింది.

గ్రామీణ ఉపాధ్యాయుల ఎంపిక నుంచి యూనివర్సిటీ వైస్ చాన్సలర్ వరకు ఇన్చార్జిగా పాలనలతోనే మమ అనిపించారే తప్ప ఏనాడూ విద్య అభివృద్ధిపై పట్టించుకున్న నాథుడే కరువయ్యాడు. ప్రైవేటు యూనివర్సిటీలపై ఉన్న శ్రద్ధ ప్రభుత్వ గ్రామీణ విద్యా వ్యవస్థపై లేకపోవడమే నేటి దుస్థితికి ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు.

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుకుంటున్న నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో గత పాలకపక్షాలు విపరీత నిర్లక్ష్యం చేశాయి. ఫలితంగా గ్రామీణ నిరుపేద విద్యార్థి సామర్థ్యానికి, వ్యక్తిగత ఎదుగుదల, సామాజిక అభివృద్ధి అవకాశాలలో ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులతో పోల్చినప్పుడు అందనంత దూరంలో వెనుకబడి పోతున్నాడు. పాఠశాల మౌలిక వసతులు, ఉపాధ్యాయుల లభ్యత, విద్యా నాణ్యతలో ఉన్న లోపాలను పరిష్కరించడం ద్వారా సమాజంలోని అన్నివర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిం చడం అందరికీ సమానమైన విద్యా అవకాశాలను కల్పించడంపై ప్రభుత్వాలు దృష్టిపెట్టాలి.

### మౌలిక వసతులు, వనరుల లేమి..

తెలంగాణ, భాషా పరంగా విభిన్నత కలిగిన రాష్ట్రం. గ్రామీణ ప్రాంతాల్లో తెలుగు, ఉర్దూ లేదా ఇంగ్లీష్ భాషలో బోధన సమస్యగా మారుతోంది. గ్రామీణ పాఠశాలల్లో నాణ్యమైన విద్యకు అవసరమైన పాఠ్య పుస్తకాలు, బోధనా పరికరాలు, సాంకేతికత వంటి అవసరమైన వనరులు తరచుగా లేవు. అలాగే, అనేక గ్రామీణ పాఠశాలల్లో విద్యుచ్ఛక్తి, నీటి సరఫరా, పారిశుధ్య సౌకర్యాలు వంటి ప్రాథమిక సౌకర్యాలు లేవు. ఈ పరిమితి గ్రామీణ ప్రాంతాల్లోని విద్యా వ్యవస్థను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో పెట్టుబడి పెంచుతోంది కానీ, ఆర్థిక పరిమితులు అడ్డంకిగా మారుతున్నాయి.

### క్వాలిఫైడ్ టీచర్ల కొరత

గ్రామీణ ప్రాంతాలు తరచుగా అర్హత కలిగిన, శిక్షణ పొందిన ఉపాధ్యాయుల కొరతను ఎదుర్కొంటున్నాయి. ముఖ్యంగా గణితం, సైన్స్, ఆంగ్లంలో బోధనా నైపుణ్యంలో ఈ అంతరం విద్యార్థులకు అందించే విద్య నాణ్యతను నేరుగా ప్రభావితం చేస్తుంది. చివరికి వారి భవిష్యత్ ఉపాధి అవకాశాలపై ప్రభావం చూపుతుంది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య, అలాగే ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల మధ్య విద్యా నాణ్యతలో అసమానతలు పెరుగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యావ్యవస్థ లోతుగా పాతుకుపోయిన లింగ అసమానతలతో పోరాడుతూనే ఉంది. కొన్ని ప్రాంతాల్లో, బాలికలు పాఠశాలకు వెళ్లడం లేదా ఉన్నత విద్యను అభ్యసించడంపై పరిమితులను ఎదుర్కొంటున్నారు. వ్యక్తిగత వృద్ధి, సాధికారత కోసం వారి అవకాశాలను పరిమితం చేస్తారు. అమ్మాయిల విద్యను ప్రోత్సహించే ప్రోగ్రాములు, రుతుక్రమ హైజీన్ నిర్వహణ కోసం సహాయపడే విధానాలు, భద్రమైన పాఠశాల వాతావరణం ఏర్పాట్లు చేయడం. ఆంగన్‌వాడీల వంటి ప్రారంభ బాల్య సంరక్షణ, విద్యా ఎస్ కేంద్రాలను బలోపేతం చేస్తుంది.

### చదవడం కూడా రావడం లేదు..

ఇటీవల అసెర్ విడుదలైన 2022 సంవత్సరానికి సంబంధించిన తాజా వార్షిక విద్యా స్థితి నివేదిక (గ్రామీణ) ప్రకారం 14-18 ఏళ్ల మధ్య వయసులో పాఠశాలల్లో చేరని విద్యార్థుల శాతం తెలంగాణలోనే అత్యధికంగా ఉంది. జాతీయ సగటు 13.2%కి వ్యతిరేకంగా, రాష్ట్రంలో 22.1% మంది పిల్లలు ఏ పాఠశా ల లేదా కళాశాలలో నమోదు చేయబడలేదు. నాలుగ వ వంతు మంది అబ్బాయిలు లేదా 26%, 17.4% బాలికలు విద్యావ్యవస్థకు దూరంగా ఉన్నారు. 17-18 సంవత్సరాల వయస్సు గల పిల్లల విషయానికి వస్తే ఈ సంఖ్య 40.1% వరకు పెరుగుతుంది. ఈ జనాభాలో, 68.7% మంది నెలలో 15 రోజులకు పైగా పనిలో నిమగ్నమై ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల పాఠశాలల్లో డ్రాప్‌ఔట్స్‌ను తగ్గించడం తెలంగాణలో ఒక ప్రధాన సమస్యగా ఉంది. ప్రాథమిక విద్యలో చేరిక రేట్లు మెరుగుపడ్డాయి కానీ మాధ్యమిక, ఉన్నత విద్యా స్థాయిలో డ్రాపౌట్ రేట్లు, ముఖ్యంగా బాలికలు, ఆర్థికంగా వెనుకబడిన పిల్లలలో ఇంకా ఆందోళనకరంగా ఉన్నాయి. ఆర్

నివేదిక అంటే దేశ వ్యాప్తంగా పౌరుల నేతృత్వంలోని గృహ సర్వే జాతీయంగా 14-18 సంవత్సరాల వయస్సు గల 25% మంది ఇప్పటికీ స్టడీ స్థాయి పాఠ్యాంశాన్ని సర ళంగా చదవలేరు, తెలంగాణలో 46.25% మంది విద్యార్థులు దానిని చదవగలరు. అయితే, జాతీయ స్థాయిలో 14-18 ఏళ్ల మధ్య 43.3% మంది విద్యార్థులు అంక గణిత సమస్యలను పరిష్కరించగలిగితే, తెలంగాణలో 19.75% మంది మాత్రమే లెక్కలు చేయగలరు. ఇంగ్లీషులో వాక్యాలను చదవడంలో జాతీయ సగటు 57.3% అయితే తెలంగాణలో ఇది 43.2% మాత్రమే.

### ఈ లోపాలను పరిష్కరిస్తే..

ఇది తగ్గించడం కోసం తల్లిదండ్రులను పాఠశాల నిర్వహణలో క్రమం తప్పకుండా పాల్గొనేలా చేయాలి. పాఠశాల పనితీరు పర్యవేక్షణలో వారి పాలు పంచుకోవడాన్ని ప్రోత్సహించాలి. విద్య విలువను ప్రచారం చేసే అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలి. ముఖ్యంగా అమ్మాయిల విద్య కోసం, అలాగే డ్రాప్ అవుట్ రేట్లను తగ్గించడం, గ్రామీణ విద్యా కమిటీలను పాఠశాల పనితీరు, సౌకర్యాలు, ఉపాధ్యాయ హాజరు వంటి అంశాలను పర్యవేక్షించేలా బలోపేతం చేయాలి.

గ్రామీణ విద్యలో నిపుణత కలిగిన ఎన్‌జీఓలతో భాగస్వామ్యాలను ఏర్పాటు చేసి వినూత్న పరిష్కారాలు, అదనపు వనరులను అందించడం సి ఎస్ ఆర్ ద్వారా ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి, డిజిటల్ విద్య, పరస్పరాలు వంటి ప్రణాళికలను అమలు చేయడం, విద్యా నాణ్యత, ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఉపాధ్యాయ శిక్షణను మెరుగుపరచడానికి మోడల్స్‌ను అన్వయించడం. విద్యార్థుల ఆరోగ్య, పోషక స్థితిని పర్యవేక్షించడానికి క్రమక్రమంగా ఆరోగ్య పరీక్షలను నిర్వహించడం, పిల్లలు ఆరోగ్యకరమైన అలవాట్లను అలవర్చుకునేలా చేయడానికి పాఠశాల సిలబస్‌లో హైజీన్, శుచిశుభ్రత విద్యను జోడించడం, పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరు కాలేని విద్యార్థులకు రేడియో, టీవీ ఛానల్ల ద్వారా విద్య అందించడం. విద్యా వనరులతో మొబైల్ వ్యాన్లు దూర ప్రాంతాలకు చేరుకుని అదనపు విద్య అందించడం వంటి పద్ధతులను సమగ్రంగా అమలు చేయడం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ విద్యకు సంబంధించి మంచి ఫలితాలను సాధించవచ్చు. పాఠశాల మౌలిక వసతులు, ఉపాధ్యాయుల లభ్యత, విద్యా నాణ్యతలో ఉన్న లోపాలను పరిష్కరించడం ద్వారా సమాజంలోని అన్నివర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం, అందరికీ సమానమైన విద్యా అవకాశాలను కల్పించడంపై ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి.

## నూతనకల్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్





ఖమ్మం/తల్లాడ నవంబర్ 2 (అక్షరంన్యూస్)

రైతులు సంక్షేమ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వంపనిచేస్తుంది అని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. తల్లాడ మండల పరిధిలోని నూతనకల్ గ్రామంలో సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రం (ఐకెపి) ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ పాల్గొని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు అన్ని విధాల అవగాహన కార్యక్రమం కల్పించాలని అధికారులను ఆమె ఆదేశించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రైతులకు సంక్షేమ పథకాలతో పాటు సన్నా రకం వరి ధాన్యం కు కింటాకు 500 రూపాయలు బోనస్ అందిస్తున్నాము తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ లు భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, దోమ ఆనంద్, తల్లాడ మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి తాజుద్దీన్, ఎస్సై కొండలరావు, సొసైటీ చైర్మన్ తూము భద్రయ్య,

కాంగ్రెస్ పార్టీ నియర్ నాయకులు బుద్ధి బుద్ధిసాగర్ , కొమ్ము ప్రభాకర్ రావు, గణేష్ ల రవి, సొసైటీ డైరెక్టర్లు,సొసైటీ సీఈఓ, ఏఈ ఓ లు, రైతులు, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 4 న మీసేవ ఆవిర్భావ సభను జయప్రదం చేయండి

ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 02(అక్షరం న్యూస్)

:తెలంగాణ మీసేవ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మీసేవ సమస్యల పరిష్కారమే లక్ష్యం గా ఈ నెల 4 న హైదరాబాద్ లోని ఆర్ టీ సి కళాభవన్ లో నిర్వహిస్తున్న మీసేవ ఆవిర్భావ సభకు జిల్లాలోని ప్రతి మీసేవ నిర్వాహకుడు హాజరై సభను విజయవంతం చేయాలని తెలంగాణ మీసేవ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నగునూరి శ్రీనివాస్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారి రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భముగా మాట్లాడుతూ ఈ ఆవిర్భావ సభకు రాష్ట్ర ఐ.టీ మరియు పరిశ్రమల శాఖామాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథులుగా మరియు టీ జి టీ యస్ చైర్మన్,ఈ యస్ డీ కమిషనర్ ,టీ యస్ ఆన్లైన్,టీ జి టీ యస్ అధికారులు హాజరవుతున్నట్లు తెలిపారు.గత 13 సంవత్సరాలుగా మీసేవ కేంద్రాల నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళు న్నట్లు తెలిపారు.తమ ప్రధాన డిమాండ్ లైన కమిషన్ పెంపు,ఉచిత ఇంటర్నెట్,ఉచిత కరెంటు,ఉచిత స్టేషనరీ ,ఆరోగ్య భద్రత కార్డులు, సర్వీస్ ల పెంపు రాష్ట్ర ప్రభుత్వం పరిస్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం జేశారు.సోమ వారం నాడు సమావేశం ఉన్నందున అధికారులు, వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## కొలానుర్ విద్యార్థుల ఉత్తమ ప్రతిభ



ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 02(అక్షరం న్యూస్)

జిల్లా కేంద్రము పెద్దపల్లి లో జంగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో

ఓదెల మండలంలోని కొలనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినారు . 9వ తరగత విద్యార్థులు రేండ్ల శ్రావ్య శ్రీ 17 సం? అవుట్ ఫుట్ విభాగంలో ప్రథమ స్థానంలోను, అదేవిధంగా కుమారి కొలిపాక అశ్వత "డిస్కస్ త్రో" లో రెండవ స్థానమును జిల్లా స్థాయిలో సాధించారు . అలాగే రేండ్ల సవ్య శ్రీ అవుట్ ఫుట్ లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం "సాధించినందుకు పాఠశాల, మరియు గ్రామ గౌరవాన్ని పెంచారని పేర్కొంటూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిట్టూం యేసుదాస్ విద్యాయులను మరియు ఫిజికల్ డైరెక్టర్ పూరెళ్ళ సదయ్య ని అభినందించారు . ఇలాంటి విజయాలు మరెన్నో సాధించాలని గ్రామస్థులు . పాశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందిస్తూ ఆశీర్వదించడం జరిగిది. ఈ విజయం వెనుక కొలనూరు గ్రామంలోని " మనఊరు-మనబడి " సంఘం పెద్దలు మరియు సభ్యల సహకారం మరువలేనిది అంటూ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కొనియాడారు .

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని

### సీసీఐ కొనుగోలు కేంద్రంలో ప్రయివేట్ వ్యాపారులను ప్రోత్సహించొద్దు టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



భద్రాద్రి జిల్లా/ సుజాతనగర్/ నవంబర్.02/ అక్షరం న్యూస్‌బీ సుజాతనగర్ మండలం దేగలమడుగులోని జన్నింగ్ మిల్లులో సీసీఐ ద్వారా ప్రత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తేమ శాతం ద్వారా పత్తి గిట్టుబాటు ధర నిర్ణయించబడుతుందని, సీసీఐ కొనుగోలు కేంద్రంలో ప్రయివేట్ వ్యాపారులను ప్రోత్సాహించవద్దని, సీసీఐ బయ్యర్ మాత్రమే మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలనీ కోరారు. రైతులు తేమ శాతం తక్కువ ఉండేలా చూసుకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. ఈ క్రమంలో రైతులకు ఎటువంటి నష్టం చేసిన వారి కోసం పోరాటం చేసేందుకు ఎమ్మెల్యే తో పాటుగా కాంగ్రెస్ నేతలు సిద్ధంగా ఉంటామని సీసీఐ కేంద్ర నిర్వాహకులు నిష్పక్షపాతంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీఎంస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, సోసైటీ చైర్మన్ మండే వీర హనుమంత్ రావు, మాజీ ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, సిపిఐ మండల కార్యదర్శి భూక్యా దస్రు, అధికారులు, అనధికారులు, రైతులు, కాంగ్రెస్, సిపిఐ నాయకులు కార్యాకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిర్ణీత తేమతో ధాన్యాన్ని తీసుకువచ్చే బాధ్యత రైతుల ది ఎమ్మెల్యే విజ్జన్న



ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 02(అక్షరం న్యూస్) నాణ్యమైన నిర్ణీత తేమ తో కూడిన దానియాన్ని తీసుకువచ్చే బాధ్యత రైతులదని ఎలాంటి

కటింగ్ లేకుండా ప్రతి గింజకు మద్దతు ధర చెల్లిస్తాం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు ఈ సందర్భంగా ఉప్పరపల్లి గోపరపల్లి హరిపురం లంబడి తండా నాంసానిపల్లి అబిడిపల్లి కొమిర గ్రామాలలో ఐకెపి మరియు సింగిల్విండో ద్వారా ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను శనివారం రోజున స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ వడ్లకు ఎలాంటి కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేసే బాధ్యత తనదని ప్రతి గింజలకు మద్దతు ధర చెల్లించి వడ్లను కొనుగోలు చేయడం జరుగుతుందని చెప్పారు గత ప్రభుత్వం సన్న రకం వడ్లను వేసుకోమని చెప్పి రైతులను మోసం చేసిందని బిఆర్ఎస్ పార్టీపై విమర్శ చేశారు ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రైతులకు 2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని అదేవిధంగా రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు సెంటర్లలో వడ్లు అంట అవగానే ట్రక్ సీటు ఇచ్చే విధంగా చూసుకుంటున్నామని అదేవిధంగా క్వింటాలకు 500 రూపాయలు సన్నవడ్లకు బోనస్ ఇవ్వడంలో రైతులకు ఎలాంటి సందేహం లేదని ఎవ్వరు ఎన్ని మాటలు చెప్పినా నమ్మొద్దని అదేవిధంగా రైతులు నాణ్యమైన నిర్ణీత తేమతో కూడిన వడ్లను తీసుకువచ్చే బాధ్యత రైతుల అందరిపై ఉందని నేను ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం రైతులకు ఎలాంటి అన్యాయం జరిగినా సహించేది లేదని అదే విధంగా ఒక గింజ కటింగ్ కాకుండా కొనిచ్చే బాధ్యత నాదని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి మాజీ ఎంపీటీసీ గోపు లావణ్య నారాయణరెడ్డి కోట సత్యనారాయణ రెడ్డి సొప్పరి రాజయ్య ముదిరాజ్ చీకట్ల ముండయ్య ఆకుల మహేందర్ బైరి రవి గౌడ్ గట్టు యాదవ్ గుండేటి ఐలయ్య యాదవ్ మధు యాదవ్. విజేందర్ రెడ్డి కంకణాల భాస్కర్ రెడ్డి గుగులోత్ పర్శి నాయక్ నిమ్మ నాయక్ లింగేష్. ఈరవీణ శంకర్ ముదిరాజ్ ఈరవేనా సదయ్య ముదిరాజ్ జి ప్రభాకర్ కట్కూరు సమ్మిరెడ్డి గోలి లింగారెడ్డి సింగిల్ విండో సీఈవో అంజిరెడ్డి ఏపీఎం లతా మంగేష్కర్ విజయ కొమురయ్య తో పాటు రైతులు మహిళలు పాల్గొన్నారు

# గిరిజన మహిళా డిగ్రీ కళాశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

### విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలి జిల్లా కలెక్టర్: జితేష్ వి. పాటిల్



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.02/ అక్షరం న్యూస్‌బీ విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. కొత్తగూడెం నెహ్రూ నగర్ లో గల గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గురుకుల వసతి గృహంలో సౌకర్యాలు సమస్యలను విద్యార్థినీలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. నిబంధనల ప్రకారం విద్యార్థులకు అందించాల్సిన ఆహారం, విద్యా సామాగ్రి ఇతర సౌకర్యాల గురించి అక్కడ విద్యార్థులను అడిగి తెలుసుకుంటూ వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కళాశాల ప్రిన్సిపల్ అనురాధను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినిలకు కావలసిన మెరుగైన వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. రాబోయే న్యాక్ అక్రిడేషన్ కోసం మరియు విద్యార్థులు ఉన్నత భవిష్యత్తు ప్రణాళికలు ఏ విధంగా నిర్మించుకోవాలి అని విద్యార్థులకు మరియు సిబ్బందికు తగు సూచనలు చేశారు. విద్యార్థినులు ఏవైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# హెూంగార్డ్ ఆఫీసర్స్ సమస్యలను పరిష్కార దిశగా కృషి చేస్తాం ఎస్పీ :రోహిత్ రాజు

### జిల్లా ఎస్పీ రోహిత్ జు ను కలిసి వినతిపత్రం అందజేసిన జిల్లా హెూంగార్డ్స్ ఆఫీసర్స్ అసోసియేషన్



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.02/ అక్షరం న్యూస్‌బీ నిత్యం ప్రజలకు సేవలు అందిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పాటుపడే పోలీసులకు సహాయకులుగా పనిచేసే హెూంగార్డు ఆఫీసర్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు స్పష్టం చేశారు. జిల్లాలోని హెూంగార్డ్స్ సమస్యలను అసోసియేషన్ తరపున జిల్లా ఎస్పీని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ హెూంగార్డు ఆఫీసర్స్ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలోని ఆస్పత్రుల్లో, విద్యా సంస్థల్లో ఫీజుల రాయితీ గురించి యాజమాన్యాలతో చర్చిస్తామని తెలియజేసారు. జిల్లాలో పనిచేసే హెూంగార్డ్ ఆఫీసర్స్ అందరూ క్రమశిక్షణతో, సమయపాలన పాటిస్తూ తమ తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. ఉద్యోగ పరంగా మరియు వ్యక్తిగత పరంగా ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని ఎస్పీ ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, హెూంగాడ్స్ ఆర్ఐ నరసింహారావు, ఎంటిఓ సుధాకర్, హెూంగార్డ్స్ అసోసియేషన్ సభ్యులు మరియు తదితరులు పాలోన్నారు.

# భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న మల్లు నందిని విక్రమార్క



ఖమ్మం/తల్లాడ నవంబర్ 2 ( అక్షరంన్యూస్) శనివారం సాయంత్రం హైదరాబాద్ ఓల్డ్ సిటీ లోని భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సిరిసంపదలతో ఉండాలని కోరుకున్న డీప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ తలైవి మల్లు నందిని విక్రమార్క



# జనాభాప్రాతిపదికనపద్మశాలీలకు రిజర్వేషన్లు కల్పించాలి

జనగామ జిల్లా/రఘునాథపల్లి,/ ( అక్షరం న్యూస్ )నవంబరు 02: జనాభా ప్రాతిపదికన పద్మశాలీలకు రిజర్వేషన్లు కేటాయించాలని మండలంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన పద్మశాలీ సంఘం రాష్ట్ర నాయకుడు రాపోలు రామ్మూర్తి ఆధ్వర్యంలో పద్మశాలీ సంఘం నాయ కులు హైదరాబాద్ లో రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గొపిశెట్టి నిరంజన్ కు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాపోలు రామ్మూర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కుల గణన కార్య క్రమాన్ని చేపట్టడంతో బీసీలకు అన్ని రంగాలలో సముచిత స్థానం లభించడం సాధ్యమవుతుందని అన్నారు. పద్మశాలీలకు రాజకీయ తదితర రంగాలలో జనాభా ప్రాతిపదికన అవకాశాలు కల్పించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.



# నిర్దేశిత గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- అంగన్ వాడి మరమ్మత్తు పనులలో వేగం పెంచాల
- గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనుల పై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -02 అక్షరం న్యూస్‌బీ గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనుల పై సంబంధిత ఇంజనీరింగ్



అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పెండింగ్ ఉన్న చిన్న చిన్న పనులను త్వరగా పూర్తి చేసి సంబంధిత బిల్లులు సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాల మరమ్మత్తు , టాయిలెట్ల నిర్మాణానికి మంజూరు చేసిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పంచాయతీరాజ్ విభాగం ద్వారా చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్ల నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఈఈ పంచాయతీ రాజ్ గిరీష్ బాబు, సంబంధిత అధికారులు,ఏ. ఈ . లు,తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు సహాయ ఉపకరణాల ఉచిత పంపిణీ కోసం నిర్ధారణ క్యాంపుల నిర్వహణ

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**నవంబర్ 5, 6,7 తేదీలలో అలింకో సంస్థ ద్వారా ప్రత్యేక నిర్ధారణ శిబిరాల నిర్వహణ**



పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -02 అక్షరం న్యూస్‌బీ

జిల్లాలోని దివ్యాంగులకు సహాయ ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేసేందుకు ప్రత్యేక నిర్ధారణ శిబిరాలను నవంబర్ 5, 6 ,7 తేదీలలో నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

నవంబర్ 5న పెద్దపల్లి మున్సిపాలిటీ%ద% రూరల్, సుల్తానాబాద్, జూలపల్లి ,ఎలిగేడు ,ధర్మారం ,కాల్వ శ్రీరాంపూర్ ,ఓదెల మండలాలకు చెందిన దివ్యాంగులకు పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో, నవంబర్ 6న మంథని మున్సిపాలిటీ %ద% రూరల్, ముత్తారం రామగిరి, కమాన్ పూర్ మండలాలకు చెందిన దివ్యాంగులకు మంథని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో, నవంబర్ 7న రామగుండం ,పాలకుర్తి, అంతర్గాం మండలాల చెందిన దివ్యాంగులకు గోదావరిఖని సింగరేణి ఆర్జి 1 కమ్యూనిటీ హాల్ లో ప్రత్యేక నిర్ధారణ శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. శారీరక దివ్యాంగులకు, బదురులకు ,అందులకు మానసిక దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటర్ ట్రై సైకిల్, మూడు చక్రాల రిక్షా, వీల్ చైర్, చంక కర్రలు చేతి కర్రలు, శ్రవణ యంత్రాలు, అందులకు ప్రత్యేక మొబైల్ ఫోన్లు, చేతి కర్రలు, ప్రత్యేక మానసిక దివ్యాంగుల కిట్ మొదలైన ఉపకరణాలు అలింకో సంస్థ ద్వారా అర్హులకు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.

బ్యాటరీ ఆపరేటర్ ట్రై సైకిల్ పొందుటకు 80% వైకల్య , ఇతర ఉపకరణాలకు 40% వైకల్యం ఉండాలని అన్నారు. దివ్యాంగులు క్యాంపులకు హాజరయ్యే సమయంలో తమ వెంట %ఖణ×ణ% కార్డు లేదా %ఖణ×ణ% కార్డు నమోదు రసీదు జిరాక్స్, ఆధార్ కార్డు సదరం ధ్రువీకరణ పత్రం, మండల తాసిల్దార్ పొందిన ఆదాయ ధ్రువీకరణ పత్రం, వైకల్యం కనిపించే విధంగా 2 ఫోటోలు తీసుకుని క్యాంప్ నిర్వహించే ప్రదేశంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల లోపు హాజరుకావాలని తెలిపారు .నవంబర్ 5, 6 తేదీలలో హాజరు కాని దివ్యాంగులు నవంబర్ ఏడో తేదీన గోదావరిఖని సింగరేణి కమ్యూనిటీ హాల్ లో నిర్వహించు ప్రత్యేక క్యాంపుకు హాజరు కావచ్చని, %ఖణ×ణ% కార్డు లేని దివ్యాంగులు వెంటనే %ష్ట్రజూం://ఞఞ.ంఝుజశ్రీఖుఎఝుఅఝుతీస.ప్రశీజ.ఱఅ% లో దరఖాస్తు చేసుకొని రసీదు తమ వెంట తీసుకుని రావాలని, ఇతర వివరాలకు 9440852495, 7013755418 ఫోన్ నెంబర్ లకు సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రభుత్వం ప్రజలందరికీ ఉచిత గుండె పరీక్షలు నిర్వహించాలి

నవంబర్ -02 అక్షరం న్యూస్

పౌరస్పందన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు సుంకర క్రాంతి కుమార్

ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యం అందించడం ప్రభుత్వ బాధ్యత అని , ప్రతి పౌరునికి గుండె పరీక్షలు విధిగా నిర్వహించి ప్రజల ప్రాణాలు కాపాడాలని జిల్లా పౌర స్పందన వేదిక ఉపాధ్యక్షుడు సుంకర క్రాంతి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం హుజూర్నగర్లో విలేకరుల విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతిరోజు ఎక్కడో ఒకచోట వయసుతో సంబంధం లేకుండా కార్డియాక్ అరెస్టుతో ఎన్నో వందల ప్రాణాలు పోతున్నాయని, కనీసం ముందస్తు లక్షణాలు లేకుండా వస్తున్న హృద్రోగ మరణాలు అరికట్టాలంటే ప్రభుత్వమే బాధ్యతగా అన్ని గ్రామాలు, పట్టణాల్లో ఉచిత హృద్రోగ పరీక్షల తో పాటు బిపి, షుగర్ తదితర ముఖ్యమైన పరీక్షలు నిర్వహించి ప్రజల ప్రాణాలకు బాధ్యత తీసుకోవాలని కోరారు. గతంలో వయసు మీద పడిన వారికి , అనారోగ్య సమస్యలు



ఉన్నవారికి మాత్రమే గుండెపోట్లు వచ్చేవని, ముఖ్యంగా కరోనా తర్వాత వయసుతో సంబంధం లేకుండా భావి భారత యువత మృత్యువాత పడుతున్నారని, కొన్ని విశ్లేషణలు చెబుతున్నాయి.కరోనాకు తీసుకున్న వ్యాక్సినే కారణమని, చెబుతున్నా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడంలో నిర్లక్ష్యంతో పాటు ఆర్థిక బారం అవుతున్న కారణంగానే ఎక్కువమంది ప్రజలు పరీక్షలకు మొగ్గు చూపటం లేదని, ప్రభుత్వమే బాధ్యతగా ఆరోగ్య పరీక్షల నిర్వహణ జరిపితే మరణాల్ని నివారించే అవకాశం ఉన్నందున ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి యుద్ధ ప్రాతిపదికన ఆరోగ్య పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో హుజూర్నగర్ డివిజన్ పౌరస్పందన వేదిక అధ్యక్షులు శ్రీరాముల ఆంజనేయులు, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, డివిజన్ ఉపాధ్యక్షులు నందిగామ రత్న కుమార్ ,. కొప్పు రామకృష్ణ.. లు పాల్గొన్నారు

# చిత్రోదయం




## రింగ్ మాస్టర్ వచ్చేశాడు

- మట్కా ట్రైలర్ రిలీజ్
- 14న ప్రేక్షకుల ముందుకు రానున్న మూవీ

మెగా హీరో వరుణ్ తేజ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం మట్కా . పలాస 1978 సినిమాతో హిట్ అందుకున్న కరుణ కుమార్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. విజేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమా నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. మెగాస్టార్ చిరంజీవి ఎక్స్ వేదికగా ఈ ట్రైలర్‌ను పంచుకున్నారు. ''సర్కస్‌లో జోకర్‌ను చూసి జనం అంతా నవ్వుతారు చప్పట్లు కొడతారు. కానీ ఒక చిన్న కర్ర పట్టుకుని అదే సర్కస్‌లో పులులను, సింహాలను ఆడించేవాడు ఒకడు ఉంటాడు. అలాంటోడే వీడు రింగ్ మాస్టర్''. అంటూ మాస్ ఎలివేషన్‌తో ట్రైలర్ ప్రారంభమవుతుంది. ఇక ట్రైలర్ చూస్తే.. గ్యాంబ్లింగ్ నేపథ్యంలో రాబోతున్నట్లు తెలుస్తుండగా.. వరుణ్‌తేజ్ 'వాసు' అనే పవర్‌ఫుల్ రోల్‌లో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. 1958–1982 మధ్య కాలంలో దేశాన్ని తీవ్రంగా ప్రభావితం చేసిన ఒక వాస్తవ సం'ఘటనను ఆధారం చేసుకొని ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు చిత్రయూనిట్ తెలిపింది. వైజాగ్ నేపథ్యంగా సాగే ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌లో వరుణ్ నాలుగు భిన్న గెటప్పుల్లో కనిపించనున్నారు. నవీన్ చంద్ర, కిశోర్, రవీంద్ర విజయ్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాకు జీవి ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు.




## తండేల్ నో క్లారిటీ

అక్కినేని నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా డైరెక్టర్ చందు మొండేటి తెరకెక్కిస్తున్న చిత్రం 'తండేల్'. ప్రస్తుతం ఇండస్ట్రీలో ఈ సినిమా రిలీజ్ హాట్ టాపిక్ గా మారింది. క్రిస్మస్ లేదా సంక్రాంతి బరిలో దిగుతుంది అనుకున్న ఈ సినిమా రిలీజ్‌పై మేకర్స్ క్లారిటీ ఇవ్వలేకపోతున్నారు. హీరో నాగ చైతన్య, డైరెక్టర్ చందు మొండేటి వేరువేరు వేడుకలో భిన్నమైన కామెంట్స్ చేయడంతో రిలీజ్‌పై మరింత సస్పెన్స్ ఏర్పడింది. ఈ క్రమంలోనే ఒక ప్రెస్ మీట్ నిర్వహించి సినిమా రిలీజ్ పై క్లారిటీ ఇద్దాం అనుకున్నారు మేకర్స్. అయితే ఇప్పుడు ఆ ప్రెస్‌మీట్ డేట్ కూడా ఆలస్యం కానున్నట్లు తెలుస్తుంది. ఇంతకీ తండేల్ విషయంలో జరిగిందేంటంటే..


అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్2 బ్యానర్‌పై బన్నీ వాస్ నిర్మిస్తున్న ఈ సినిమా క్రిస్మస్ లేదా సంక్రాంతి సందర్భంగా రిలీజ్ కావాల్సి ఉంది. అయితే ఇప్పటి వరకు మేకర్స్ దీనిపై ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. ఇటీవల జరిగిన 'క' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో నాగ చైతన్య మాట్లాడుతూ.. రిలీజ్ విషయాన్నీ నిర్మాతలపైకి తోసేశాడు. ఇక రీసెంట్‌గా జరిగిన ఈవెంట్‌లో డైరెక్టర్ చందు మొండేటి మాట్లాడుతూ.. ఈ మూవీ జనవరికి సిద్ధమవుతుంది. కానీ.. సంక్రాంతి బరిలో ఉన్న వెంకటేష్ సినిమాతో పోటీ ఎందుకని చైతూ డ్రాప్ అయినట్లు తెలిపారు. ఈ





నేపథ్యంలో ఏర్పడిన కన్ఫ్యూజన్ క్లియర్ చేసేందుకు నవంబర్ 2న ప్రెస్ మీట్ నిర్వహిస్తామని మేకర్స్ తెలిపారు. అయితే ఈ ప్రెస్ మీట్ కూడా మరో రెండు రోజులు వాయిదా పడినట్లు సమాచారం. దీంతో తండేల్ రిలీజ్ విషయంలో ఎం జరుగుతుందని అక్కినేని అభిమానులు కంగారు పడుతున్నారు. మరోవైపు.. నాగ చైతన్య, శోభిత ధూళిపాళ్ల పెళ్లి తర్వాత ఈ సినిమా రిలీజ్ అయ్యే ఛాన్సెస్ ఉన్నాయంటూ టాక్ వినిపిస్తుంది. ఆగష్టులో ఎంగేజ్‌మెంట్ చేసుకున్న ఈ జంట పెళ్లి పనులు షూరూ అయ్యాయి. డిసెంబర్ ప్రథమార్థంలో పెళ్లి జరగనున్నట్లు తెలుస్తోంది. నాగ చైతన్య తన 'కస్టడీ' సినిమాతో ప్రేక్షకులని ఆకట్టుకోలేకపోయాడు. గతంలో ఆయన చేసిన సినిమాలతో పర్వాలేదనిపించిన.. ఒక స్ట్రాంగ్ మూవీతో టాలీవుడ్‌లో స్టార్ ఇంప్యాక్ట్ చూపించాలని ఎన్నో రోజుల నుండి ప్రయత్నిస్తున్నాడు. ఈ నేపథ్యంలోనే కార్తికేయ –2 సినిమాతో నేషనల్ వైడ్ ఆడియెన్స్‌ని కట్టిపడేసిన డైరెక్టర్ చందు మొండేటితో ఈ సినిమా ప్లాన్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా డి.మచ్చిలేశం గ్రామంలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ సినిమాని తెరకెక్కిస్తున్నారు.

## జగపతిబాబు ఆ సినిమాకు రెమ్యునేషన్ తీసుకోలేదు



టాలీవుడ్ సీనియర్ నటుడు జగపతిబాబుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు ప్రముఖ నిర్మాత దిల్ రాజు. తన నిర్మాణంలో వచ్చిన ఒక సినిమాకు అసలు డబ్బులు తీసుకోకుండా నటించినట్లు తెలిపాడు. ప్రకాశ్‌రాజ్, త్రిష ప్రధాన పాత్రల్లో వచ్చిన చిత్రం ఆకాశమంతా. ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్‌పై దిల్ రాజు నిర్మించగా.. రాధ మోహన్ దర్శకత్వం వహించాడు. తండ్రికూతుళ్ల సెంటిమెంట్ నేపథ్యంలో వచ్చిన ఈ చిత్రం 2008 లో విడుదలై మంచి విజయాన్ని అందు కుంది. అయితే రీసెంట్‌గా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న దిల్ రాజు ఈ సినిమాకు సంబంధించి ఒక ఆసక్తికర విషయాన్ని పంచుకున్నాడు. ఈ సినిమాకు జగపతిబాబు రెమ్యూనరేషన్ తీసుకోలేదని వెల్లడించాడు. ఈ మూవీ టైంలో ఒక పాత్ర ఉంది చేస్తారా అని జగపతిబాబును సంప్రదించాం.. అయితే ఈ పాత్ర నచ్చడంతో మూవీ ఒకే చెప్పాడు. అనంతరం రెమ్యూనరేషన్ టాపిక్ వస్తే.. ఫ్రీగా చేస్తాను అన్నాడు. దీంతో మేం అందరం షాక్ అయ్యాం. అయితే జగపతిబాబు మాట్లా డుతూ.. నాకు వేతనం వద్దు రాజు.. మంచి చిత్రంలో భాగం అవుతున్న అది చాలు అన్నాడు. దీంతో నా కళ్లల్లో నీళ్లు తిరిగాయి అంటూ రాజు చెప్పుకోచ్చాడు.

# క్రీడోదయం

## రెండో రోజు పట్టు బిగించిన టీమిండియా

**రెండో ఇన్నింగ్స్‌లో స్వల్ప స్కోరుకే పరిమితమైన కివీస్**

భారత్–న్యూజిలాండ్ మధ్య మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో చివరి మ్యాచ్ ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరుగుతోంది. రెండో రోజు టీమిండియా పట్టు బిగించింది. కివీస్‌ను రెండో ఇన్నింగ్స్‌లో స్వల్ప స్కోరుకే పరిమితం చేసింది. ఈ రోజు ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్ రెండో ఇన్నింగ్స్‌లో 171/9 పరుగులు చేసింది. న్యూజిలాండ్ 143 పరుగుల ఆధిక్యంలో ఉంది. ప్రస్తుతం క్రీజులో అజాజ్ పటేల్ 7 పరుగులతో నాటౌట్‌గా ఉన్నాడు. న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్ లో 235 పరుగులు చేసింది. ఆ తర్వాత.. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 263 పరుగులు చేసి.. 28 పరుగుల ఆధిక్యం రాబట్టుకుంది. కాగా.. న్యూజిలాండ్ రెండో ఇన్నింగ్స్‌లో రవీంద్ర జడేజా, ఆర్ అశ్విన్ స్పిన్ మాయాజాలంతో కివీస్ బ్యాటర్లకు చుక్కలు చూపించారు. దీంతో.. పరుగులు రాబట్టలేకపోయారు. న్యూజిలాండ్ బ్యాటింగ్‌లో విల్ యంగ్ (51) పరుగులతో రాణించాడు. టామ్ లాథమ్ 1, డెవాన్ కాన్వే 22, రచిన్ రవీంద్ర 4, డారిల్ మిచెల్ 21, టామ్ బ్లండెల్ 4, గ్లెన్ ఫిలిప్ 26, ఇష్ సోధీ 8, మాట్ హెన్రీ 10 పరుగులు చేసి ఔట్ అయ్యారు. భారత్ బౌలర్లలో జడేజా 4 వికెట్లు, అశ్విన్ 3 వికెట్లు తీశారు. ఆకాశ్‌దీప్, వాషింగ్టన్ సుందర్‌లకు చెరో వికెట్ దక్కింది. తొలి ఇన్నింగ్స్‌లో భారత జట్టు రెండో రోజు మొదటి సెషన్ ను



బాగానే ఆదింది. ముఖ్యంగా రిషబ్ పంత్ ఎదురు దాడి చేయడంతో ఈ మాత్రం స్కోర్ అయినా టీమిండియా చేయగలిగిందని చెప్పవచ్చు. అయితే రెండో రోజు రెండో సెషన్‌లో భారత బ్యాట్స్‌మెన్లు తమ లయను నిలబెట్టుకోలేకపోయారు. న్యూజిలాండ్ తరఫున అజాజ్ పటేల్ అత్యధికంగా ఐదు వికెట్లు పడగొట్టాడు. భారత్ తరఫున అత్యధికంగా శుభ్‌మన్ గిల్ 90 పరుగులు చేశాడు. అలాగే రిషబ్ పంత్ 60 పరుగులు చేసాడు. భారత్, న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న మూడో టెస్టు మ్యాచ్‌లో రిషబ్ పంత్ వేగంగా అర్ధ సెంచరీ సాధించాడు. కేవలం 36 బంతుల్లోనే 50 పరుగులు చేసి, అదే ప్రత్యర్థి జట్టుపై 41 బంతులు ఆడిన యశస్వి జైస్వాల్ రికార్డును పంత్ బద్దలు కొట్టాడు. న్యూజిలాండ్‌తో టెస్టు మ్యాచ్‌ల్లో అత్యంత వేగంగా హాఫ్ సెంచరీ సాధించిన భారత ఆటగాడిగా రిషబ్ పంత్ పేరు అగ్రస్థానానికి చేరుకుంది. రిషబ్ పంత్ 114 బంతుల్లో శుభ్‌మన్ గిల్‌తో కలిసి 96 పరుగుల ముఖ్యమైన భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ముఖ్యంగా ఒత్తిడిలో ఉన్న టీమిండియా ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లాడు. చివరిలో అల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ కూడా ఎదురు దాడి చేసి 38 పరుగులతో నాట్ అవుట్ గా నిలిచాడు.



## అందుకే అతనికి క్యారమ్ బాల్ వేసా




పిచ్ భిన్నంగా ఉండటంతోనే క్యారమ్ బాల్‌తో న్యూజిలాండ్ బ్యాటర్ గ్లేన్ ఫిలిప్స్‌కు చెక్ పెట్టానని టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అన్నాడు. న్యూజిలాండ్‌తో ముంబై వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్‌లో అశ్విన్ అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. బౌలింగ్‌లో మూడు వికెట్లు తీయడంతో పాటు స్టన్నింగ్ క్యాచ్‌తో మ్యాచ్‌ను మలుపు తిప్పాడు.ల అశ్విన్‌కు తోడుగా జడేజా 4 వికెట్లతో చెలరేగడంతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్ రెండో ఇన్నింగ్స్‌లో 9 వికెట్లకు 171 పరుగులు చేసింది. ప్రస్తుతం న్యూజిలాండ్ 143 పరుగుల ఆధిక్యంలో ఉంది. అశ్విన్ బౌలింగ్‌లో గ్లేన్ ఫిలిప్స్ రెండు భారీ సిక్స్‌లు బాది.. అతని క్యారమ్ బాల్‌కు క్లీన్ బౌల్డ్ అయ్యాడు. రెండో రోజు ఆట అనంతరం అధికారిక బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన అశ్విన్.. క్యారమ్ బాల్ వేయడానికి గల కారణాన్ని వివరించాడు. 'పిచ్ చాలా భిన్నంగా ఉంది. ఓవైపు ఫ్లాట్‌గా ఉంటే మరోవైపు బౌలింగ్‌కు అనుకూలంగా ఉంది. ముఖ్యంగా డ్రెస్సింగ్ రూమ్ సైడ్ నుంచి బౌలింగ్ చేస్తున్నప్పుడు బంతి ఈజీగా బ్యాట్‌పైకి వెళ్తోంది. బౌన్స్ ఏ మాత్రం లేదు. దాంతోనే మరోసైడ్‌ను ఎక్కువగా ఉపయోగించుకున్నాను. బ్యాటర్లు కూడా ఈ విషయాన్ని గుర్తించి నాపై ఎదురుదాడికి దిగారు. దాంతోనే నేను విభిన్నంగా బౌలింగ్ చేయాలనుకొని క్యారమ్ బాల్ వేసాను. ఇక డారిల్ మిచెల్ క్యాచ్‌ను ఎలాగైన పట్టాలనే కసితో ప్రయత్నించాను. ముందుగా ఆ క్యాచ్ వదిలేస్తానేమోనని అనుకున్నా. కానీ బంతికి దగ్గరగా వెళ్లినప్పుడు క్యాచ్ పట్టగలననే విశ్వాసం కలిగింది. నా పెద్ద చేతులు కూడా ఈ క్యాచ్ పట్టేందుకు సహకరించాయి. మా ముందు ఉన్న టార్గెట్ పెద్దదేం కాదు. మరో రెండు మూడు పరుగులకు న్యూజిలాండ్‌ను ఆలౌట్ చేయాలి. ఈ ఇన్నింగ్స్‌లో ఎన్ని పరుగులు కట్టడి చేస్తే మాకు అంత మంచిది. అయితే ఈ లక్ష్యాన్ని చేధించడం అంత సులువు కాదు. మేం మెరుగ్గా బ్యాటింగ్ చేయాలి. ముంబై పిచ్‌లో నేను మరింత వేగాన్ని, బౌన్స్‌ను అంచనా వేసాను. కానీ ఈ పిచ్ మరి స్లోగా ఉంది. ఇది సాధారణ ముంబై తరహా పిచ్ కాదు. చాలా నెమ్మదిగా ఉంది.'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు. స్టన్నింగ్ క్యాచ్‌తో మలుపు తిప్పిన అశ్విన్.. టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కళ్లు చెదిరే క్యాచ్‌తో ఔరా అనిపించాడు. న్యూజిలాండ్‌తో ముంబై వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్‌లో బౌండరీ లైన్ వద్ద వెనక్కి పరుగెత్తి అద్భుతమైన క్యాచ్ అందుకున్నాడు. రెండో రోజు ఆట.. న్యూజిలాండ్ సెకండ్ ఇన్నింగ్స్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ క్యాచ్‌తో అశ్విన్.. కీలక భాగస్వామ్యానికి తెరదించాడు. 28 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన న్యూజిలాండ్ భారత బౌలర్ల ధాటికి 44 పరుగులకే 3 వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో డారిల్ మిచెల్, విల్ యంగ్ ఆచితూచి ఆడారు. వీలుచిక్కిన బంతిని బౌండరీకి తరలించారు. 50 పరుగుల భాగస్వా మ్యంతో భారత బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచారు. ఈ క్రమంలో రవీంద్ర జడేజా వేసిన 28వ ఓవర్‌లో ఐదో బంతికి డారిల్ మిచెల్ భారీ షాట్‌కు ప్రయత్నించాడు. కానీ బ్యాట్‌కు సరిగ్గా కనెక్ట్ అవ్వని బంతి గాల్లోకి లేచింది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609